**ఎంపీలకు జీతం సరిపోవడం లేదు**

రాజకీయ నాయకుల వేతనాలపై ఎంపీ కంగనా రనౌత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ, రాజకీయాల్లో నిజాయితీగా పని చేసే ఎంపీలకు వేతనం సరిపోవడం లేదని అన్నారు. తమతో ఉండే సిబ్బందికి జీతాలు ఇచ్చిన తర్వాత ఎంపీలకు మిగిలేది అంతంత మాత్రమేనని అన్నారు.

# నిజం చెపుతాం

Nijam Cheputham — తెలుగు దినపత్రిక

**ఆయన బతికే ఉన్నాడు..**

వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ఒకరి మృతదేహాన్ని మరొకరి కుటుంబానికి అప్పగించిన ఘటన సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ ఘటనలో మరో ట్విస్టు చోటుచేసుకుంది. చనిపోయాడని భావించిన వ్యక్తి బతికే ఉన్నాడని తేలింది. అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తమ కుటుంబ సభ్యుడిని బంధువులు గుర్తించారు.

సూర్యాపేట | ఆదివారం | 13-07-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:117 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## న్యాయవాద వృత్తి
# సవాళ్లతో కూడుకున్నది

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**

- చేసే వృత్తిని, చేసే పనిని ప్రేమించగలగాలి
- కోర్టు తీర్పులపై సమగ్ర అవగాహనతో ఉండాలి
- న్యాయవ్యవస్థలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు ఇదే ఛాన్స్
- నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్




హైదరాబాద్,జూలై12(నిజం చెపుతాం): న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నదని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. వృత్తిని, చేసే పనిని ప్రేమించాలి. అప్పుడే సరైన ఫలితాలు పొందగలుగుతాం. ప్రస్తుతం న్యాయవ్యవస్థలో ఎన్నో సవాళ్లు ఉన్నాయి. కొన్ని కేసుల విచారణ దశాబ్దాల పాటు సాగటం ఆందోళనకరం అని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని నల్సార్ లా యూనివర్సిటీ-లో 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. హైదరాబాద్ నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవ కార్యక్రమానికి జస్టిస్ బీఆర్ గవాయ్, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పీఎస్ నరసింహ, హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్‌పాల్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జస్టిస్ గవాయ్ మాట్లాడుతూ..న్యాయవాదులు నిరంతరం తమను తాము నిరూపించుకోవాల్సి ఉందన్నారు. కోర్టు తీర్పులకు సంబంధించి సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రస్తుతం న్యాయవాద విద్యలో ప్రవేశించే వారి సంఖ్య పెరుగుతోంది. ఏఐ, డేటా ప్రైవసీ విషయంలో అనుకూల, ప్రతికూల ప్రయోజనాలు ఉన్నాయి. సరైన మార్గదర్శకత్వం ఉంటేనే.. నైపుణ్యం సాధించగలమన్నారు.మెంటార్‌షిప్‌ను ఒక బాధ్యతగా భావించాలన్నారు. జస్టిస్ గవాయ్ తన ప్రసంగంలో యువ న్యాయవాదులకు, న్యాయ రంగ ప్రవేశిస్తున్న విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు. నేటి ప్రపంచంలో న్యాయవ్యవస్థ ముందున్న సవాళ్లను గుర్తు చేసిన ఆయన, మన దేశం వివిధ లీగల్ ఛాలెంజెస్‌ను ఎదుర్కొంటోంది.

## తుది నివేదిక వచ్చే వరకు
# వేచి చూడాలి

**విమాన ప్రమాదంపై నివేదిక సమర్పించిన ఏఏఐబీ**

- అప్పుడే ఒక నిర్ణయానికి రావొద్దని సూచన
- అహ్మదాబాద్ విమాన ప్రమాద నివేదికపై స్పందించిన రామ్మోహన్ నాయుడు
- అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై తక్షణమే ఒక నిర్ణయానికి రావొద్దు
- ప్రపంచంలోనే అత్యంత ప్రతిభ కలిగిన పైలట్లు, సిబ్బంది మనకు ఉన్నారు




న్యూఢిల్లీ,జూలై12,(నిజం చెపుతాం)అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై తక్షణమే ఒక నిర్ణయానికి రావొద్దని, తుది నివేదిక వచ్చే వరకు వేచి చూడాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఈ ప్రమాదంపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) సమర్పించిన ప్రాథమిక నివేదికపై ఆయన స్పందించారు.ప్రపంచంలోనే అత్యంత ప్రతిభ కలిగిన పైలట్లు, సిబ్బంది మనకు ఉన్నారని, వారు విమానయాన రంగానికి వెన్నుముక వంటి వారని మంత్రి అన్నారు. వారే విమానయాన రంగానికి ప్రధాన వనరులని, వారి సంక్షేమం, శ్రేయస్సు కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన తెలిపారు. ఎటువంటి నిర్ధారణకు రాకుండా తుది నివేదిక కోసం వేచి చూద్దామని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కేసులో అనేక సాంకేతిక అంశాలు ఇమిడి ఉన్నాయని ఆయన అన్నారు. అందుకే నివేదికపై ఇప్పుడే మాట్లాడటం తొందరపాటు అవుతుందని అభిప్రాయపడ్డారు.అహ్మదాబాద్ విమాన ప్రమాదంపై ఏఏఐబీ 15 పేజీలతో కూడిన ప్రాథమిక నివేదికను ఇటీవల సమర్పించింది. విమానం టేకాఫ్ అయిన కొన్ని సెకన్లలోనే ఇంధన నియంత్రణ స్విచ్‌లు ఆగిపోయినట్లు ఆ నివేదికలో పేర్కొంది. ఒక పైలట్ మరో పైలట్‌ను ఆ స్విచ్ ఎందుకు ఆపివేశావని ప్రశ్నించగా, తాను స్విచ్ ఆఫ్ చేయలేదని మరొక పైలట్ చెప్పినట్లు నివేదిక వెల్లడించింది. కాక్‌పిట్‌లో పైలట్ల చివరి మాటలు ఇవేనని ఏఏఐబీ తెలిపింది. ఆ తర్వాత పైలట్లు మేడే కాల్ ఇచ్చారని పేర్కొంది.

## రేవంత్ ప్రభుత్వం ప్రజలను
# మోసం చేస్తోంది

**- బీజేపీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్**

- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు తెలంగాణ కేబినెట్ ఆమోదం
- ఆర్డినెన్స్ కు గవర్నర్ ఎలా ఆమోదం తెలుపుతారన్న లక్ష్మణ్
- జనాభా గణాంకాలను బయటపెట్టాలని డిమాండ్
- బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉంది..



02

హైదరాబాద్,జూలై12,(నిజం చెపుతాం) బీసీలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి మోసం చేస్తున్నారని బీజేపీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కేబినెట్ మీటింగ్ లో తీర్మానం చేయడమంటే బీసీలను మరోసారి మోసగించడమేనని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం పంపించిన బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్ లో ఉందని... ఆ బిల్లుపై ఏమీ తేల్చకుండా ఆర్డినెన్స్ తీసుకురావడంలో ఉన్న మతలబు ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రపతి వద్ద 42 శాతం రిజర్వేషన్ కు సంబంధించిన బిల్లు పెండింగ్ లో ఉన్నప్పుడు ఆర్డినెన్స్ తీసుకొస్తే... ఆ ఆర్డినెన్స్ కి గవర్నర్ ఎలా ఆమోదం తెలుపుతారని అన్నారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

## డిగ్రీలు కాదు నైపుణ్యం
# చూపండి..



02

- బెంగళూరు స్టార్టప్ కంపెనీ వినూత్న ఆఫర్
- సర్టిఫికెట్లు, రెజ్యూమె అక్కర్లేదని సీఈవో ట్వీట్
- టాలెంట్ ఉంటే ఉద్యోగం మీదేనన్న కామత్

## కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి క్యాంపు కార్యాలయం వద్ద
# వ్యక్తి ఆత్మహత్యాయత్నం

- కిరోసిన్ పోసుకుని ఒక వ్యక్తి ఆత్మహత్యాయత్నం
- మున్సిపల్ మాజీ ఔట్ సోర్సింగ్ ఉద్యోగి కరుణాకర్‌గా గుర్తింపు
- తనను అకారణంగా ఉద్యోగం నుంచి తొలగించారని ఆందోళన



02

నల్గొండలోని తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి క్యాంపు కార్యాలయం వద్ద ఒక వ్యక్తి ఒంటిపై కిరోసిన్ పోసుకొని ఆత్మహత్యకు యత్నించగా, స్థానికులు అతడిని అడ్డుకున్నారు. సమాచారం అందుకున్న టూటౌన్ పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు.


## హైదరాబాద్ శివార్లలో
# చిరుతల సంచారం

- రంగారెడ్డి జిల్లా శివారు ప్రాంతాల్లో చిరుత పులులు సంచారం
- చిరుతలు కదులుతున్నట్లు చూసిన స్థానికులు
- పిల్లలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఒంటరిగా బయటకు వెళ్లడానికి అనుమతించవద్దని హెచ్చరిక



02

## విదేశీ డిగ్రీలతో
# అప్పులపాలు కావొద్దు



02

- హైదరాబాదులోని నల్సార్ లా యూనివర్సిటీ 22వ స్నాతకోత్సవం
- ముఖ్య అతిథిగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్
- విదేశీ డిగ్రీలు ప్రతిభను పెంచుతాయనేది అపోహ మాత్రమేనని వెల్లడి

# హామీలు గాలికొదిలారా?

- పోస్ట్ కార్డుల ఉద్యమం..
- సోనియా గాంధీకి లేక రాసిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- గత ఎన్నికల ముందు "అభయ హస్తం" తో మహిళలకు ఆర్థిక భరోసాపై ప్రస్తావన



02

# న్యాయవాద వృత్తి ఎన్నో సవాళ్లతో కూడుకున్నది

హైదరాబాద్‌లోని షామీర్‌పేటలో జరుగుతున్న నల్సార్ విశ్వవిద్యాలయం) 22వ వార్షిక స్నాతకోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీజేఐ జస్టిస్ బిఆర్ గవాయ్, సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ పి.ఎస్. నరసింహ, హైకోర్టు జస్టిస్ సుజయ్ పాల్) పాపాల్గొన్నారు. న్యాయవాదులు నిరంతర తమను తాము నిరూపించుకోవాలని సూచించారు. కోర్టు తీర్పులకు సబంధించి సమగ్ర అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రస్తుతం న్యాయవాద విద్యలో ప్రవేశించేవారి సంఖ్య సానుకూలంగా పెరుగుతోందని చెప్పారు. ఏఐ, డేటా ప్రైవసీ విషయంలో అనుకూల, ప్రతికూల ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. సరైన మార్గదర్శకం ఉంటేనే.. నైపుణ్యం సాధించగలం అన్నారు. మెంటార్ షిప్ ను ఒక బాధ్యతగా భావించాలని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. వృత్తిని, చేసే పనిని ప్రేమించాలి.. అప్పుడే సరైనా ఫలితాలు పొందగలుగుతామన్నారు. దేశంలో న్యాయవ్యవస్థలో ఎన్నో సవాళ్లు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. కొన్ని కేసుల విచారణ దశాబ్దాల పాటు సాగటం ఆందోళనకరమని సీజేఐ జస్టిస్ బి.ఆర్ గవాయ్ అన్నారు.

# రేవంత్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోంది: లక్ష్మణ్

రిజర్వేషన్లలో వివిధ కులాలకు సంబంధించిన గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు బయటపెట్టడం లేదని ప్రశ్నించారు. జనాభా గణాంకాలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తే కోర్టులో రాష్ట్ర ప్రభుత్వ వాదన నిలబడే అవకాశం ఉంటుందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన బుర్ర వెంకటేశం ఆధ్వర్యంలోని కమిషన్ బాధ్యతలను ఎందుకు సక్రమంగా నిర్వర్తించలేదని ప్రశ్నించారు. కులాలకు సంబంధించిన ప్రామాణిక గణాంకాలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# పోస్ట్ కార్డుల ఉద్యమం.. సోనియా గాంధీకి లేఖ రాసిన కవిత

పోస్ట్ కార్డు ఉద్యమానికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెర లేపారు. గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ద్వారా ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా మహిళలకు అభయ హస్తంతో ఆర్థిక భరోసా అందించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీ ఇచ్చి మరిచిందని... ఈ అంశాలపై కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీకి కల్వకుంట్ల కవిత పోస్ట్ కార్డు ద్వారా లేఖను పంపారు.. వివరాల్లోకెళ్తే.. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లో శనివారం ఆమె పర్యటించారు. కాకునూరు గ్రామంలో నుంచి ఆమె "పోస్ట్ కార్డ్" ఉద్యమానికి తెర లేపినట్లు తెలుస్తోంది.2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ 'అభయహస్తం' మేనిఫెస్టోలో ఆరు గ్యారెంటీల్లో భాగంగా 'మహాలక్ష్మి' పథకం కింద తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి మహిళకు నెలకు రూ.2500 ఇస్తామని మీ సమక్షంలో మీరు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట ఇచ్చి ఉన్న విషయం (సోనియా గాంధీ) మీకు విధితమే. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తి కావస్తున్న... ఈ పథకం కింద నాకు ఇస్తామన్న రూ.2500 నాకు ఇప్పటి వరకు అందలేదు. ఈ పథకం కోసం నేను దరఖాస్తు కూడా చేయడం జరిగింది. ఈ పథకం పొందడానికి నాకు అన్ని అర్హతలున్నాయి. దయచేసి, మీరు తెలంగాణ ముఖ్యమంత్రికి, తెలంగాణ ప్రభుత్వానికి నాకు గత 15 నెలలుగా మహాలక్ష్మి పథకం కింద రావాల్సిన రూ.37,500 (పాత బకాయిలు) తో సహా ప్రతి నెల రూ.2500 మంజూరు చేయుటకు ఆదేశించాలని మీకు సవినయంగా కోరుతున్నానని లేఖలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కవిత ప్రస్తావించినట్టు తెలిసింది.

# హైదరాబాద్‌లో అలర్ట్: శివార్లలో చిరుతల సంచారం

హైదరాబాద్: రంగారెడ్డి జిల్లా శివారు ప్రాంతాల్లో చిరుత పులులుసంచరిస్తున్నాయి. బాలాపూర్ లోని రీసెర్చ్ సెంటర్ ఇమారత్ క్యాంపస్‌లో శుక్రవారం రెండు చిరుతపులులు కనిపించాయి. దీంతో బాలాపూర్, నగర శివారు ప్రాంతాల్లోని నివాసితులు భయాందోళనలకు గురయ్యారు. ఏకాంత ప్రదేశంలో చిరుతలు నడుస్తున్నట్లు చూపించే వీడియో సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. చిరుతలు దట్టమైన చెట్ల ప్రాంతంలోకి వెళ్లినట్లు అనుమానిస్తున్నారు. చిరుతలు కదులుతున్నట్లు చూసిన స్థానికులు పోలీసులకు, అటవీ శాఖకు సమాచారం అందించారు. అటవీ శాఖ, బాలాపూర్ పోలీసు) అధికారులు సంఘటనా స్థలాన్ని సందర్శించి వాస్తవాలను, పరిసరాల్లోని నిఘా కెమెరాల ఫుటేజీలను ధృవీకరిస్తున్నారు. ఇంతలో, డిఫెన్స్ లాబొరేటరీస్ స్కూల్ విజ్ఞానకాంచ, ఆర్సీఐ యాజమాన్యం తల్లిదండ్రులు తమ పిల్లలను చాలా జాగ్రత్తగా చూసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ ఒంటరిగా బయటకు వెళ్లడానికి అనుమతించవద్దని హెచ్చరించారు. ట్రాంక్విలైజర్ తుపాకులు, బోనులు, డ్రోన్లతో కూడిన అటవీ శాఖ సిబ్బంది 1,800 ఎకరాల ఆర్‌సిఐ క్యాంపస్, చుట్టుపక్కల పరిసరాలను పరిశీలిస్తున్నారు. ఇటీవలి ఆవాస అంతరాయాల కారణంగా పక్కనే ఉన్న మంచిరేవుల అటవీ కారిడార్ నుండి ప్రవేశించినట్లు అనుమానించబడిన చిరుతపులిని సురక్షితంగా పట్టుకోవడంపై ఈ ఆపరేషన్ దృష్టి సారించింది. ఆర్సీఐ క్యాంపస్, సమీపంలోని అటవీ ప్రాంతాల్లో చిరుతలను చూసినా వెంటనే అటవీ శాఖకు (040-28881111) లేదా పోలీసులకు (100) ఫోన్ చేయాలని అధికారులు సూచించారు. ఈ సంఘటన హైదరాబాద్ పరిధీయ మండలాల్లో పెరుగుతున్న వన్యప్రాణుల చొరబాట్లను హైలైట్ చేస్తుంది. క్షీణిస్తున్న అటవీ ప్రాంతాలకు ఆనుకుని ఉన్న బాలాపూర్‌లో 2024 నుండి మూడు చిరుతపులులు కనిపించాయి. ఉస్మాన్ సాగర్ పరివాహక ప్రాంతానికి సమీపంలో వేగవంతమైన పట్టణీకరణ సహజ ఆవాసాలను విచ్ఛిన్నం చేసింది. వన్యప్రాణులను జనావాస ప్రాంతాలకు బలవంతంగా పంపింది. శుక్రవారం ఉదయం నాటికి, చిరుతలు తిరుగుతూనే ఉన్నాయి. అధికారులు కెమెరా ట్రాప్‌లను పర్యవేక్షిస్తున్నారు. ఆర్సీఐ చుట్టూ తాత్కాలిక ఆంక్షలు విధించారు. బాలాపూర్‌లోని పాఠశాలలు ముందుజాగ్రత్తగా బహిరంగ కార్యకలాపాలను నిలిపివేసాయి. ప్రజా భద్రతే తమ ప్రాధాన్యతని, ఈ ప్రాంతాన్ని క్రమపద్ధతిలో గాలింపు చేస్తున్నామని అటవీ అధికారి అనిల్ కుమార్ తెలిపారు.

# డిగ్రీలు కాదు నైపుణ్యం చూపండి..

ఉద్యోగ వేటలో రెజ్యూమెకు ఉన్న ప్రాధాన్యం ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.. ఇంటర్వ్యూ వరకు చేరాలంటే రెజ్యూమె ఆకర్షణీయంగా ఉండాలని హెచ్ ఆర్ మేనేజర్లు చెబుతుంటారు. ఉద్యోగం పొందడంలో రెజ్యూమేను తయారుచేయడమే కీలకమని అనేవారూ ఉన్నారు. అయితే, బెంగళూరుకు చెందిన ఓ స్టార్టప్ కంపెనీ సీఈవో సుదర్శన్ కామత్ మాత్రం తనకు ఈ రెజ్యూమె అక్కర్లేదని అంటున్నారు. ఆ మాటకొస్తే మీ అర్హతలు చెప్పే డిగ్రీ సర్టిఫికెట్లు కూడా అవసరంలేదంటున్నారు. సింపుల్ గా మీ టాలెంట్ చూపించి ఉద్యోగం పొందవచ్చని సూచించారు. ఈమేరకు ఆయన తాజాగా చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో సంచలనంగా మారింది.ట్వీట్ లో కామత్ ఏం చెప్పారంటే.."డిగ్రీ సర్టిఫికెట్లు, రెజ్యూమె, లింక్డిన్ ప్రొఫైల్.. ఇవేవీ అక్కర్లేదు. మీకు తగిన నైపుణ్యం ఉంటే చాలు. ఏడాదికి రూ.40 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం ఇస్తా" అంటూ కామత్ ట్వీట్ చేశారు. మీ స్కిల్ చూపించి మెప్పిస్తే ఉద్యోగం మీదే అని చెప్పారు. తన స్టార్టప్ కంపెనీ 'స్మాలెస్ట్ ఏఐ' లో ఫుల్‌స్టాక్ ఇంజినీర్ పోస్ట్ కోసం కామత్ నిరుద్యోగులకు ఈ బంపర్ ఆఫర్ ప్రకటించారు. సాంప్రదాయ ఆధారాలు, అర్హతల కంటే అభ్యర్థి నైపుణ్యానికి ప్రాధాన్యమిస్తూ కామత్ చేసిన ఈ ట్వీట్ పై ప్రస్తుతం నెట్టింట చర్చ జరుగుతోంది.

# బీసీ రిజర్వేషన్ల పై ఆర్డినెన్స్ డ్రామా : సట్టు తిరుమలేష్



రాజపేట,జూలై12(నిజంచెపుతాం) స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తేవాలని రాష్ట్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం లో బీసీలకు ద్రోహం చేసే కుట్ర కనిపిస్తుందని రాజాపేట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సట్టు తిరుమలేష్ విమర్శించారు.బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై శనివారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలన్నారు, కాంగ్రెస్ పార్టీ బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తూ ఓసీల సంఖ్యను పెంచుకోవడం జరిగిందన్నారు,బీసీ కులగలను పేరుతో 160 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసి తప్పుల తడకగా బీసీల శాతాన్ని తక్కువ చేశారని,నిండు అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అని చెప్పి తీర్మానం చేసి ఇప్పుడు ఆర్డినెన్స్ అని కొత్త డ్రామాకు తెరలేపాలని, స్థానిక సంస్థలను ఎదుర్కొనే దమ్ము లేక ఆర్డినెన్స్ తీసుకురావడంతో న్యాయ పరమైన సమస్యలు తలెత్తి కోర్టుకు వెళితే స్థానిక సంస్థలను నిలిపివేయవచ్చు అనే ఆలోచనతో ఆర్డినెన్స్ పేరుతో కొత్త డ్రామా కు తెరలేపారని. బీసీల విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు.ఈ సమావేశంలో పార్టీ సెక్రటరీ జనరల్ భాస్కర్ గౌడ్, తాజా మాజీ జెడ్పిటిసి గోపాల్ గౌడ్, నాయకులు ఎర్ర గోకుల జశ్వంత్,యాదగిరి గౌడ్,బొంగోని ఉప్పలయ్య గౌడ్,పట్టణ అధ్యక్షుడు బెడిదే వీరేశం,ఆత్మ డివిజన్ అధ్యక్షుడు మేక వెంకటేశ్వర్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాగరాజు,పల్లె సంతోష్,గంధముల సురేష్, అంకతి సుదర్శన్,రాజు, పాండు, కనకయ్య, బాలకృష్ణ తదితరులు ఉన్నారు.

# విదేశీ డిగ్రీలతో అప్పులపాలు కావొద్దు

హైదరాబాద్‌లోని నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 22వ స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ బి.ఆర్. గవాయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.ఎస్. నరసింహ, తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, నల్సార్ యూనివర్సిటీ ఛాన్సలర్ జస్టిస్ సుజయ్ పాల్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సీజేఐ గవాయ్ తన ప్రసంగంలో న్యాయరంగంలోకి ప్రవేశిస్తున్న యువ న్యాయవాదులకు మరియు విద్యార్థులకు కీలక సలహాలు ఇచ్చారు. విదేశీ డిగ్రీల కోసం అప్పులు చేయవద్దని న్యాయ విద్యార్థులను మరియు వారి కుటుంబాలను ఆయన హెచ్చరించారు, భారతదేశం నాణ్యమైన న్యాయ విద్యను అందిస్తుందని నొక్కి చెప్పారు. విదేశీ డిగ్రీలు ప్రతిభను పెంచుతాయనేది అపోహ అని, ఒకరి ప్రతిభ వారి పని ద్వారా నిరూపించుకోవాలని ఆయన అన్నారు. విదేశీ డిగ్రీల కోసం కుటుంబాలపై అప్పుల భారం మోపవద్దని ఆయన సూచించారు. న్యాయ వృత్తిలో అంకితభావం మరియు ప్రజాసేవ యొక్క ప్రాముఖ్యతను కూడా ఆయన నొక్కి చెప్పారు.ఇక, నేడు న్యాయవ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లను కూడా సీజేఐ గవాయ్ తన ప్రసంగంలో హైలైట్ చేశారు, భారతదేశం వివిధ న్యాయపరమైన సవాళ్లను ఎదుర్కొంటుందని, న్యాయవాదులు మరియు న్యాయసేవలో ఉన్నవారు అందరి మాటలను జాగ్రత్తగా వినడం చాలా ముఖ్యం అని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థలో కృత్రిమ మేధస్సు (ఏఐ)ని ఉపయోగించుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, దీనిని సరిగ్గా ఉపయోగించుకుంటే తీర్పులను వేగంగా అందించడంలో సహాయపడుతుందని సీజేఐ తెలిపారు.

# కూన అజయ్ మృతి బాధాకరం

**- విద్యుత్ ఘాతంతో మృతి చెందిన అజయ్ కుటుంబాన్ని ప్రభుత్వం పరంగా ఆదుకోవాలి**
**- బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు**
**- కంకణాల వెంకట్ రెడ్డి**



చింతపల్లి జూలై 12 (నిజం చెపుతాం)చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామం సమైఖ్య నగర్ కాలనీకి చెందిన కూన అజయ్ మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి అన్నారు.గొల్లపల్లి గ్రామం సమైక్య నగర్ లో విద్యుత్ ఘాతంతో మృతి చెందిన అజయ్ మృతదేహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు.అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....విద్యుత్ ఘాతంతో మృతి చెందిన అజయ్ కుటుంబాన్ని ప్రభుత్వం పరంగా ఆదుకోవాలి ఆయన కోరారు.అజయ్ మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

# సిపిఐ పార్టీ మాజీ కార్యదర్శి దొడ్డ నారాయణ రావు విప్లవ జోహార్లు

**- సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ**




మోటకొండూరు: జూలై 12(నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సీనియర్ నాయకులు తెలంగాణ రైతాంగ.సాయుధ పోరాట యోధులు ఉమ్మడి నల్లగొండ జిల్లా సిపిఐ పార్టీ మాజీ కార్యదర్శి దొడ్డ నారాయణ రావు కొంత కాలం నుండి అనారోగ్యంతో బాధపడుతూ... శుక్రవారం రాత్రి ఆయన మరణించారు. వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పిస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ సిపిఐ పార్టీ మండల కార్యదర్శి గాదేగాని మాణిక్యం, యువజన సంఘం నాయకులు బోలగాని అశోక్,గొట్టిపాముల సునీల్ కుమార్,సీనియర్ నాయకులు గాజుల స్వామి,బిక్షపతి,ముత్యాలు,నాగరాజు పూలమాలలు వేసి సంతాపం తెలియజేస్తూ..విప్లవ జోహర్లు అర్పించారు.

# దొడ్డ నారాయణరావు గారి మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు



పాలక వీడు జూలై 12 నిజం చెపుతాం న్యూస్ తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డ నారాయణరావు మరణం పట్ల సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అనంత ప్రకాష్ తీవ్ర విచారణ వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారి కుటుంబానికి తెలియజేశారుదొడ్డ నారాయణరావు తెలంగాణ సాయుధ పోరాటంలో విరోచితమైన పాత్రను నిర్వహించారని అంతేకాకుండా పిఏసిఎస్ చైర్మన్గా చిలుకూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షునిగా పేద ప్రజల కోసం నిరంతరం సేవలందించిన గొప్ప వ్యక్తిఅని కొనియాడారు అతని జీవించి ఉన్నంతకాలం అనేక ఒడిదుడుకులు వచ్చిన ఎర్రజెండాను విడవకుండా తన నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు ఆయన ఆశయ సాధన కోసం పనిచేయడం అంటే దేశంలో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా వామపక్ష ప్రజాస్వామ్య లౌకిక శక్తులను ఏకం చేసి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు

# ఆయన బతికే ఉన్నాడు.. మృతదేహం మారిన కేసులో ట్విస్ట్

వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ఒకరి మృతదేహాన్ని మరొకరి కుటుంబానికి అప్పగించిన ఘటన సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ ఘటనలో మరో ట్విస్టు చోటుచేసుకుంది. చనిపోయాడని భావించిన వ్యక్తి బతికే ఉన్నాడని తేలింది. అదే ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తమ కుటుంబ సభ్యుడిని బంధువులు గుర్తించారు. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మైలారం గ్రామానికి చెందిన గోక కుమారస్వామి(50) బతుకుదెరువు కోసం ముంబై వెళ్లాడు. అక్కడే రమ అనే యువతిని వివాహం చేసుకున్నాడు. ఈ దంపతులకు ఓ కుమార్తె పుట్టింది. అయితే, విభేదాల కారణంగా 20 ఏళ్ల కిందటే కుమారస్వామి, రమ విడాకులు తీసుకున్నారు.ఆ తర్వాత రమ మైలారంలో ఉంటుండగా, కుమారస్వామి తొర్రూరులో భవన నిర్మాణ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో మూడు రోజుల క్రితం తొర్రూరులోని బజాజ్ షోరూం సమీపంలో అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని స్థానికులు 108 సాయంతో వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చేర్పించారు

# రామంతపూర్ డివిజన్లో నూతన పైపులైను ప్రారంభోత్సవం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూలై 12 (నిజం చెపుతాం) రామంతపూర్ డివిజన్‌లోని ఇంద్రనగర్ శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయ%శీ% లైన్ లో అత్యవసరంగా రూ. 5 లక్షలతో కొత్త



వాటర్ పైప్‌లైన్ పనులకు శాంక్షన్ తీసుకొని శనివారం స్థానిక కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు చేతులమీదగా ప్రారంభోత్సవం నిర్వహించబడింది.గత నెలలో శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయం నుండి నెహ్రూ నగర్ బద్దిపోచమ్మ దేవాలయం వరకు సి.సి. రోడ్డు నిర్మాణానికి ప్రారంభోత్సవం జరిగిన విషయం తెలిసిందే. అయితే నిర్మాణ ప్రాంతంలో వాటర్ పొల్యూషన్ సమస్య తలెత్తడంతో, రోడ్డు పనులను తాత్కాలికంగా నిలిపివేసి, కొత్త వాటర్ పైప్‌లైన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించబడింది. అందులో భాగంగా శనివారం పైప్లైన్ పనులకు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేనేజర్ రవీందర్, సూపర్వైజర్ కిషన్, వేముల తిరుపతయ్య, భాస్కర్, ఆపిల్ శీను, శైలేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ నోముల రామిరెడ్డి స్ఫూర్తితో పోరాటాలు చేద్దాం

### -మాటూరి బాలరాజు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు

వలిగొండ జూలై 12 (నిజం చెపుతాం) అమరజీవి కామ్రేడ్ నోముల రాంరెడ్డి స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్మిద్దామని ఆయన ఆశయాలని సాధించడమే ఆయనకిచ్చె ఘననివాళ్ళని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి లు అన్నారు. శనివారం మండల పరిధిలోని సంగెం గ్రామంలో నోముల రామి రెడ్డి 19వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నోముల రామిరెడ్డి ఉన్నత కుటుంబంలో పుట్టి పెరిగినప్పటికీ నాయకులు కందాల రంగారెడ్డి సారధ్యంలో సంగెం గ్రామంలో ప్రభుత్వ బంచరాయి, పోరంబోకు భూములను భూమిలేని పేదలకు పంచాలని వివిధ కులాల వృత్తిదారులకు ఇవ్వాలని పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి అప్పటి ప్రభుత్వాల మెడలు వంచి వారందరికీ



ప్రభుత్వ భూములు ఇప్పించారన్నారు. సిపిఎం పార్టీ విస్తరణ కోసం నిరంతరం కృషి చేశారని పేదల సమస్యల పరిష్కారానికి ఎర్రజెండా నాయకత్వంలో సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజా పోరాటాలు నిర్వహించారని అన్నారు. పరిసర గ్రామాలుగా ఉన్న వర్కట్ పల్లి, గోకారం గ్రామాల్లో సిపిఎం ఉద్యమ విస్తరణ కోసం అనేకమంది కార్యకర్తలను తయారు చేశారని అన్నారు. వారి యొక్క స్ఫూర్తితో నేడు ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఏనుగు సాయి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సురకంటి వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ కీసరి రాంరెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు బద్దం సంజీవరెడ్డి, ఉంద్రాటి సత్యనారాయణ, బిఆర్ఎస్ మండల నాయకులు వరికుప్పల మల్లేశం, సిపిఎం శాఖ కార్యదర్శి మండల కమిటీ సభ్యులు భీమనబోయిన జంగయ్య, మాజీ ఉపసర్పంచ్ ఎలకలపల్లి నరసింహ, రామిరెడ్డి కుమారుడు సిపిఎం నాయకులు నోముల జంగారెడ్డి, ఏనుగు ప్రభాకర్ రెడ్డి, బండిగారి రాములు, నోముల జంగారెడ్డి, మాధవరెడ్డి, కుంట్ల గంగిరెడ్డి, కొలను రామిరెడ్డి, జక్కుల వెంకటేశం, బొడ్డు కృష్ణ రామిరెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

### - బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు.

తుంగతుర్తి జులై 12 నిజం చెబుతాం తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో వెనుకబడిందని ఈనెల 14వ తారీఖున నియోజకవర్గంలో నిర్వహించేటటువంటి ముఖ్యమంత్రి సభలో విద్యా వైద్య రవాణా సదుపాయాలు కల్పించి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని సాయిబాబు ప్రభుత్వాన్ని కోరారు సాగునీటి రంగంలో కూడా వారాబంది విధానాన్ని రద్దుచేసి రైతులకు నిత్యం సాగునీరు అందించేలా కృషి చేయాలన్నారు నియోజకవర్గంలో ఒక్క ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృత్తి విద్యా కళాశాల లేదని తుంగతుర్తి 100 పడకల ఆసుపత్రికి పూర్తి నిధులు కేటాయించి దానికి అనుగుణంగా నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని నియోజకవర్గ కేంద్రాన్ని రెవిన్యూ డివిజన్ గా ప్రకటించాలని



గత ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా మోత్కూర్ ను కూడా రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలన్నారు నియోజకవర్గానికి మంజూరైన ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేసి నిధులు కేటాయించకుండా ఉన్నారని ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు నిధులు కేటాయించి పనులు చేపట్టాలన్నారు తిరుమలగిరి పట్టణంలో మినీ బస్ డిపోను ఏర్పాటు చేయాలన్నారు మోత్కూర్ లో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలన్నారు రుద్రమ చెరువును రిజర్వాయర్ చేస్తానన్న హామీని నిలబెట్టుకోవాలి అన్నారు ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుచేసి యువత ఉపాధి కల్పించాలని కోరారు ప్రసిద్ధపనిగిరి బౌద్ధ క్షేత్రానికి నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలన్నారు నియోజకవర్గంలోని అనేక అంతర్గత రహదారులు అధ్వాన పరిస్థితిలో ఉన్నాయని అనేక గ్రామాలకు బస్సు సౌకర్యం కూడా లేదని వెంటనే రహదారుల నిర్మాణం పూర్తి చేసి అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని రేషన్ కార్డులు ఇచ్చిన ప్రజలకు బియ్యం ఉచితంగా ఇచ్చేది మాత్రం కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వమే అన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు నారాయణదాసు నాగరాజు గాజుల మహేందర్ ,మండల ప్రధాన కార్యదర్శి సంకృనాయక్ ,పూ సపల్లి శ్రీనివాస్ పొడిటి సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 42 శాతం రిజర్వేషన్ల అమలుపై క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం

### - పాలాభిషేకం చేసిన ఆకారపు అరుణ్ పటేల్



మేడ్చ ల్ జిల్లా ప్రజలది / ఉప్పల్ జూలై 12 (నిజం చె పు తా %శీ%) ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక సంస్థ ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ లను బీసీలకు కేటాయిస్తూ రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయం పై హర్షం వ్యక్తం చేస్తూ లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు %డ% మ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ డివిజన్ అధ్యక్షులు రఫీక్,విజయ్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ యాదవ్, శ్రవణ్, ఉపేందర్ రెడ్డి, బి సి సెల్ అధ్యక్షులు సతీష్, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, వాసు, వర్కింగ్ ప్రెసిడెంట్ బాలయ్య, టెంపుల్ డైరెక్టర్ శ్రీనివాస్ చారి, వెలిగొండ డైరెక్టర్ ప్యాట మురళి, టెంపుల్ చైర్మన్ రాజు రెడ్డి ఎన్ జి ఆర్ ఐ హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ రఘు, కిషన్ నాయక్, జల్లెల్ పాషా,కరిపే పవన్, భాను, ప్రకాష్,సిద్దులు, భాస్కర్,రాజు, చోట సుమిత్,మహిళా నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు రాజకీయాల్లో రాణించాలి...

### - విజయవంతమైన అన్ని ప్రజా ఉద్యమాల్లో మహిళలే కీలకం
### - బీసీలకు 56% రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి అందులో సగభాగం మహిళలకు కేటాయించాలి

హుజూర్ నగర్ జూలై 12 నిజం చెపుతాం న్యూస్ బీసీ సంక్షేమ సంఘం నేత ధూళిపాళ శ్రీనివాస్ డిమాండ్ అవనిలో సగభాగమైన మహిళలు రాజకీయాల్లో రాడించాలని అప్పుడే ప్రజలకు స్వచ్ఛమైన పరిపాలన అందుతుందని బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు ధూళిపాళ శ్రీనివాస్ అన్నారు శనివారం నాడు హుజూర్నగర్ పట్టణంలోని పద్మశాలి భవనంలో బీసీ సంక్షేమ సంఘం మహిళా కమిటీ నియామక కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం మేళ్లచెరువు పట్టణ మహిళా అధ్యక్షురాలుగా ఆలేటి నవ్య, మేళ్లచెరువు 14వ వార్డు మహిళ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా కంచి అమ్మాజీ, ప్రధాన కార్యదర్శిగా లంకె మల్ల సీతమ్మ, హుజూర్నగర్ మండలం గోపాలపురం గ్రామం 7వవార్డు మహిళ అధ్యక్షురాలుగా వెలిశెట్టి కుమారి, హుజూర్నగర్ పట్టణంలోని, 13వ వార్డు మహిళా అధ్యక్షురాలుగా కంచర్ల కుంట్ల లలిత, 14వ వార్డు మహిళా అధ్యక్షురాలుగా సురభి వాణి, 15వ వార్డు మహిళా అధ్యక్షురాలుగా, ముత్యం నాగమణి, 16వ వార్డు మహిళా అధ్యక్షురాలుగా, చందాల ఉమా, 17వ వార్డు మహిళా అధ్యక్ష



ప్రధాన కార్యదర్శులుగా, కంబాల సీతమ్మ, తెల్ల మల్లె సంధ్య, 19 వ వార్డు మహిళా అధ్యక్షురాలుగా చీక్ల సీతా, నియమిస్తూ నియామక పత్రం అందజేయడం జరిగింది.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో జరిగిన అన్ని ప్రజా ఉద్యమాలను పరిశీలిస్తే విజయవంతమైన ప్రతి ఉద్యమంలో మహిళలు ఆ ఉద్యమానికి వెన్నుదన్నుగా గెలిచారని, అలాంటి మహిళలకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాల్సిన అవసరం ఉందని కేంద్ర ప్రభుత్వం ముందుకు వచ్చి బీసీలకు 56% రాజకీయ రిజర్వేషన్ కల్పించి అందులో సగభాగం బీసీ మహిళలకు కేటాయించి వాళ్లను రాజకీయంగా ప్రోత్సహించాలని, దేశవ్యాప్తంగా అస్తిత్వ ఉద్యమాలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయని ఇది ఆహ్వానించ తగ్గ పరిణామం అని ఇటీవల కాలంలో ఎంఆర్పిఎస్ మాదిగ రిజర్వేషన్ కొరకు సుప్రీంకోర్టు సూచన మేరకు వారికి పూర్తి న్యాయం జరిగిందని అలాగే బీసీలకు కూడా న్యాయం జరిగేంతవరకు మడమ తిప్పని పోరాటం కొనసాగిస్తామని దేశవ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలని కలుపుకొని ముందుకు కొనసాగుతామన్నారు. సంస్కృతి సాంప్రదాయాల పరిరక్షణలోనూ, రాజకీయాల్లో నీతి నిజాయితీ స్వచ్ఛత పారదర్శకతలు చూపించడం లోను మహిళలు నిర్మాణాత్మక పాత్ర పోషించాలని ప్రపంచ దేశాలలో భారతదేశం ఆదర్శవంతంగా దేశంగా నిలబడాలంటే మహిళలు అన్ని రంగాల్లో మరింతగా రాణించాలని ఆయన ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయల వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు గడ్డం అంజి యాదవ్, పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి, కోల పాటి వెంకటేశ్వర్లు, మఠ్రిగూడెం గ్రామ అధ్యక్షులు కడియాల అశోక్, లక్కవరం గ్రామ అధ్యక్షులు, ఓరుగంటి మధు, గోపాలపురం గ్రామ అధ్యక్షులు కాలువ వెంకటేశ్వరరావు,బూరుగడ్డ మాచవరం గ్రామ అధ్యక్షులు ఎరగని గురుస్వామి, తెల్ల మేకల నరేష్, లింగగిరి గ్రామ యూత్ అధ్యక్షులు, ఉప్పతల లక్ష్మణ్, హుజూర్నగర్ వార్డ్ అధ్యక్షులు కర్నే కృష్ణ, శెట్టి శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు రావినూతల ఇందిరమ్మ, కొత్తూరి బ్రహ్మచారి, వట్టి కూటి శ్రీనివాస్ గౌడ్, యూత్ అధ్యక్షులు గంజి శివ, కొట్టు శేఖరమేకల సైదయ్య సంగిశెట్టి వెంకటేశ్వర్లు సుకన్య,ముత్యం నాగరాజు చందాల శ్రీనివాస్ , లంకె మల్ల వెంకటేశ్వర్లు,తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణనగర్ రోడ్ నెంబర్ 5%ఖ%లో 14 లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం,





### - తిరుమలనగర్ కాలనీలో సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ జూలై 12 (నిజం చెపుతాం) మీర్పేట్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధిలోని కృష్ణనగర్ రోడ్ నెంబర్ 5%ఖ%లో 14 లక్షల అంచనా వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పనులను తిరుమలనగర్ కాలనీలో సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి విషయంలో అవసరమైన సహకారం అందిస్తూ ఎల్లవేళలా మీకు అందుబాటులో ఉంటానని, ఉప్పల్ నియోజకవర్గం యొక్క అభివృద్ధికి పూర్తి స్థాయిలో కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ మాట్లాడుతూ ఎల్లవేళలా డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కార దిశగా కృషి చేస్తామని అలాగే డివిజన్ అభివృద్ధి విషయంలో సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే కి డివిజన్ నాయకులకు కార్పొరేటర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు మల్లారెడ్డి, మల్లేష్ గౌడ్, బాలయ్య గౌడ్, రాజు, రామకృష్ణ, చారి, అంజయ్య గౌడ్, ఉల్లెం బాలరాజు, దేవేందర్ కుమార్, నిసార్ అహ్మద్ గోరి%జ%కాలనీ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణం పనులు త్వరగా పూర్తి కావాలి



### - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.

నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 12 ( నిజం చెపుతాం)నవంబర్ నెల వరకు జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. గురువారం సాయంత్రం జిల్లా కేంద్రానికి సమీపంలోని సింగారం మలుపు దారి వద్ద( నూతన కలెక్టరేట్ బంగ్లా వెనక) రూ.5 కోట్ల వ్యయంతో కొనసాగుతున్న జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ పనులు గడువులోపు పూర్తి కావాలంటే ఇంకా వేగంగా చేపట్టాలన్నారు. పిల్లర్ల దశలోనే పనులు ఉంటే ఎలాగని గుత్తేదారుని ప్రశ్నించారు. నిర్మాణ పనులను వారానికోసారి పర్యవేక్షించాలని డి ఆర్ డి ఓ మెగులప్ప, పంచాయతీరాజ్ ఈ ఈ హిర్యా నాయక్ కు ఆమె సూచించారు. అధికారులు దగ్గరుండి గుత్తేదారు పనులు త్వరిత గతిన చేసేలా చూడాలన్నారు. మహిళా సమాఖ్య భవన పనులతో పాటు వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రం పక్కన కొనసాగుతున్న హ్యాండ్లూమ్ భవన నిర్మాణ పనులను నెల రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ గుత్తేదారున్ని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పీఆర్ డీఈ విలోక్, ఏ ఈ లు పాల్గొన్నారు.

# వైభవంగా అవధూత నరసింహ స్వామి పల్లకి సేవా.



నారాయణపేట జిల్లా ప్రతినిధి జూలై 12 ( నిజం చెపుతాం) జిల్లా కేంద్రం సుభాష్ రోడ్ లో గల సద్గురు అవధూత నరసింహ స్వామి మఠంలో గురువారం గురు పూర్ణిమ వేడుకలను మఠం కమిటి సభ్యుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా స్వామివారికి విశేష గురుపూజ తోపాటు రుద్రాభిషేకం, బిల్వార్చన,గురుపాదుక పూజ, పుష్పాలంకరణ మృత్యుంజయ, గురు గాయత్రి మహాయజ్ఞం భజన సంకీర్తనలతో పల్లకి సేవా నిర్వహించారు.అనంతరం మహా మంగళ హారతి, సర్వదర్శనం, అన్నప్రసద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మఠం కమిటి సభ్యులు, భక్తులు, అధిక సంఖ్యలో పట్టణ ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

# బీసీలకు న్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం "కాంగ్రెస్ ప్రభుత్వం"

### - కాంగ్రెస్ పార్టీ ఎంబీసీ నాయకులు పెంద్ర అంజయ్య

పాలేరు, జులై 12 ( నిజం చెపుతాం న్యూస్)బీసీలకు న్యాయం చేసిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ ఎంబీసీ నాయకులు పెంద్ర అంజయ్య తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే బీసీలకు న్యాయం జరుగుతుందన్నారు. గతంలోనా, ఇప్పుడు, ఎప్పుడు కూడా బీసీలకు న్యాయం చేసే దమ్మున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు. పీసీసీ అధ్యక్షుడిగా, పదవులను ఇవ్వడంలోనైనా, సంక్షేమం విషయంలోనైనా బీసీలకు న్యాయం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశానికే ఆదర్శం అని కొనియాడారు. బీసీ కులాలు రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు



తెలియజేయాలని కోరారు. సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి కి, స్థానిక శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేశారు.

# తెలంగాణ లో ప్రతి మండలానికి లైసెన్స్డ్ సర్వేయర్లు

పాలేరు, జూలై 12 ( నిజం చెపుతాం న్యూస్ ) తెలంగాణలోని ప్రతి మండలానికి 4 నుంచి 6 మంది లైసెన్స్డ్ సర్వేయర్లను నియమిస్తున్నట్లు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సచివాలయంలో శుక్రవారం రెవెన్యూ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెల 27న శిక్షణ పొందిన లైసెన్స్డ్ సర్వేయర్లకు తుది పరీక్ష నిర్వహిస్తామని.. ఆ తర్వాత 28, 29 తేదీల్లో జేఎన్టీయూ ఆధ్వర్యంలో ల్యాబ్ ప్రాక్టికల్స్ పరీక్ష నిర్వహిస్తామన్నారు. ఆగస్టు 12న ఫలితాలు ప్రకటిస్తామని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి సూచనల మేరకు సర్వేయర్లతోపాటు ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక జీపీవోను నియమించనున్నట్లు తెలిపారు. నక్షా లేని 413 గ్రామాలు రాష్ట్రంలోఉన్నాయన్నారు. నక్షా కోసం 5 గ్రామాల్లో



ప్రయోగాత్మకంగా రీసర్వే చేశామని, వీటి ఫలితాలను పరిగణనలోకి తీసుకుని మిగిలిన గ్రామాల్లో రీసర్వే నిర్వహిస్తామని మంత్రి తెలిపారు.

# పామాయిల్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమం

### - వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారితో పాటు పాల్గోన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు..

పాలేరు, జూలై 12 ( నిజం చెపుతాం న్యూస్)12-07-2025 న ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గం కోనిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో నిర్వహించిన పామాయిల్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ , డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తో పాటు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను కూడా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి ప్రోత్సాహం తో తిరుమలాయపాలెం మండలం లో 25 ఎకరాల్లో పామాయిల్ సాగు చేస్తున్నానన్నారు.మొక్కలు నాటే సమయంలో రైతులకు సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలని ఆయన



సూచించారుశాస్త్రవేత్తలతో సదస్సులు ఏర్పాటు చేయడం వల్ల రైతులకు మేలు జరుగుతుందని ఆయన చెప్పారు.పెద్ద రైతులకు కూడా సబ్సిడీపై అధిక మొత్తంలో పామాయిల్ మొక్కలు ఇచ్చే విధంగా చూడాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు ఆయన విన్నవించారు.తిరుమలాయపాలెం మండలం లో కూడా పామాయిల్ రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలని గాడ్రెజ్ కంపెనీ ప్రతినిధులను ఆయన కోరారు.

# ఐఐటీ లో సీట్లు సాధించిన విద్యార్థులకు ఘన సన్మానం

### - లయన్స్ క్లబ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో.

నేరేడుచర్ల, జులై 12(నిజం చెపుతాం న్యూస్): జే.ఈ.ఈ.అడ్వాన్స్‌డ్ పరీక్ష ఫలితాలలో అద్భుత విజయాలు సాధించిన విద్యార్థులను శనివారం ఘనంగా లయన్స్ క్లబ్ వారు సన్మానించారు. ఈ సందర్భంగా ఐఐటీ ఖరగ్‌పూర్‌లో సి.ఎస్.ఇ.సీటు పొందిన "బట్టు ఆశ్రితవల్లి", ఐ.ఐ.టీ.మద్రాస్‌లో మెకానికల్ ఇంజినీరింగ్ సీటు పొందిన "రమావత్ సుకుమార్', ఐ.ఐ.టి. బాసర సీటు పొందిన జడ్పీహెచ్ఎస్ పెంచిపెంచికల్‌దిన్న పాఠశాలకు చెందిన "సద్దల గీతిక" లను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన గీతికకు లయన్స్ క్లబ్ తరఫున రూ. 8000 ఆర్థిక సహాయాన్ని అదించడం జరిగింది .లయన్స్క్లబ్ అధ్యక్షులు లయన్ గుండ్రెడ్డి సైదిరెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, "లయన్స్ క్లబ్ ఎప్పుడూ సేవా ధోరణితో ముందుంటుంది. ముఖ్యంగా ప్రతిభను ప్రోత్సహించేందుకు, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు మద్దతుగా నిలవడమే మా




లక్ష్యం," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా చైర్పర్సన్ మధు,ప్రభాకర్ రెడ్డి, జడ్పీహెచ్ఎస్ పెంచికల్ దీన్నె ప్రధానోపాధ్యాయులు ఎల్ శ్రీనివాసరావు, క్లబ్ కార్యదర్శి షేక్ యూసుఫ్, కోశాధికారి నాగేశ్వరరావు సరికొప్పుల, సీనియర్ సభ్యులు శ్రీరామ్ రెడ్డి, కందిబండ శ్రీనివాస్ రావు, , గుండా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు..

# విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలి

### - మహబూబాబాద్ జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ విజేందర్ రెడ్డి

కొత్తగూడ మండల రిపోర్టర్ జులై 12(నిజం న్యూస్)సూపరింటెండెంట్ ఇంజనీర్ విజేందర్ రెడ్డి కొత్తగూడ మండలంలోని గుండం గ్రామంలో పొలం బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతులతో మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల పట్ల జాగ్రత్తలు వహించాలని కోరారు. వ్యవసాయ పొలాల దగ్గర స్టార్టర్ లకు మరియు మోటార్ లకు ఎర్తింగ్ చేసుకోవాలని అలాగే ఇంటి దగ్గర కూడా ఎర్తింగ్ చేసుకోవాలని తెలిపారు. గుండం గ్రామంలోనీ రైతులకి ఉన్నటువంటి విద్యుత్ సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేలా ఏఈ కి సూచనలు అందించారు. ఈ వర్షాకాలంలో చెట్లు విరిగి లైన్ ల మీద పడడం లేదా లైన్ తెగి కింద పడిపోయినప్పుడు వెంటనే రైతులు తమ లైన్మెన్ లేదా %ూజు% కి సమాచారం అందించాలని కోరారు.విద్యుత్ ప్రమాదాల సమయం లో విద్యుత్ టోల్ ఫ్రీ నంబర్ 1912 ఉపయోగించుకోవాలని తెలిపారు. కొత్తగూడ సెక్షన్ లో పనిచేస్తున్న ఇంజనీర్లకు మరియు విద్యుత్ సిబ్బందికి విద్యుత్ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ డిఈ ఆపరేషన్ మహబూబాబాద్, సురేష్ ఏఈ మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు...



# రోడ్లపై పశువులు..వాహనదారుల అవస్థలు....

ఇచ్చోడ జులై 12,(నిజం చెపుతా%శీ% న్యూస్) అదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై రాత్రింబవళ్లు పశువులు తిక్కన వేస్తున్నా యి.. పదుల సంఖ్యలో రోడ్లపై అడ్డంగా పండుకుంటుండడంతో వాహన చౌదకులు, పాదాచారలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రిపూట రోడ్డు పైన పడుకుని ఉన్న పశువులు కనిపించకపోవడంతో ప్రమాదలకు గురవుతున్నట్లు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శివాజీ చౌరస్తా వద్ద, పోలీస్ స్టేషన్ ముందు, అంబేద్కర్ చౌరస్తా,పాత పోస్ట్ ఆఫీస్ ఎదురుగా ఇలా ప్రధాన రహదారిపై పశువులు యథేచ్ఛగా సంచరిస్తున్నాయి. రోడ్డుపై అడ్డంగా ఉంటూ రాకపోకలకు సైతం ఆటంకం కలిగిస్తున్న అధికారులు పట్టించుకోవడంలేదని వాపోతున్నారు వాహనా దారులు. ఇప్పటికైనా అధికారులు పశువుల యజమానులను గుర్తించి పశు



వులు రోడ్లపై తిరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నాను.

# సిఎంఆర్ ఎఫ్ తో పేదలకు ఆర్థిక వేసులుబాటు

ఇచ్చోడ జులై 12,(నిజం చెపుతాం న్యూస్ టుడే)ఇచ్చోడ మండల కేంద్రంలోని దాబా(కే) గ్రామానికి చెందిన కమ్లె గౌతమికి మంజూరైన రూపాయలు తొమ్మిది వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కును బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆయన క్యాంప్ ఆఫీసులో శనివారం సాయంత్రం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంఆర్ ఎఫ్ తో పేదలకు ఆర్థిక వెలుసుబాటు కలుగుతున్న అన్నారు. వైద్య ఖర్చుల వివరాలను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమర్పించి లబ్ధి పొందాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఖేడ్ లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం





### - మమ్మల్ని కష్టపడి మీరు గెలిపించారు మిమ్మల్ని కష్టపడి గెలిపించుకునే బాధ్యత మది ఎంపీ,ఎమ్మెల్యే.

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జులై 12(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం లోని సాయిబాబా ఫంక్షన్ హాల్లో శనివారం రోజు నారాయణఖేడ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న పరిగి శాసనసభ్యులు రాంమోహన్ రెడ్డి సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అబ్జర్వర్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ శేట్కర్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి,నిర్మలా జగ్గా రెడ్డి టిజిఐఐసి చైర్మెన్,పట్లోళ్ల చంద్రశేకర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి, దయాకర్,తార సింగ్ టిపిసిసి ప్రధాన కార్యదర్శులుఅనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్న కాంగ్రెస్ పార్టీ కోసం మా కోసం ఎంతో కష్టపడ్డారు కష్టపడి నన్ను ఎమ్మెల్యేగా సురేష్ కుమార్ శేట్కర్ గారిని ఎంపీ గా గెలిపించారు మా ఎన్నికల్లో మమ్మల్ని ఎంతో కష్టపడి గెలిపించారు ఇప్పుడు మా వంతు కష్టపడ్డ కార్యకర్తలు సర్పంచులుగా ఎంపీటీసీలుగా ఎంపీపీ లుగా జడ్పిటిసిలుగా గెలిపించుకునే బాధ్యత మాది మిమ్మల్ని గెలిపించే వరకు మీరు మా ఎన్నికల్లో ఎలాగైతే కష్టపడి పని చేశారు ఇప్పుడు జరిగే స్థానిక సంస్థల ఎన్ని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కోసం అహర్నిశలు కష్టపడి ప్రతి కార్యకర్తను గెలిపించుకుంటామని ఎమ్మెల్యే కార్యకర్తలకు హామీ ఇచ్చారు దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని, ప్రతి పేదవాడికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతి సంక్షేమ పథకాన్ని అందిస్తున్నామని,కొత్త పథకాలు అమలు చేయాలని కొత్త సంస్కరణ ఆవిష్కరణ చేయాలన్న అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం, జనాభా ధమాషా ప్రకారం బీసీలకు సమాన వాటా దక్కాలని లక్ష్యంగా రాజకీయంగా బీసీలు ఎదగాలని కాంక్షతో ముందుకెళుతున్నాం అని వారు అన్నారు రేవంత్ రెడ్డి గారి పాలన దేశానికి ఆదర్శం.... రైతులకు ఏకకాలం లో రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడం జరిగిందని 9 తొమ్మిది రోజుల్లోనే 9000 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో రైతు భరోసా జమ చేయడం జరిగిందని బీసీ కుల గణన ఎస్సీ ఎ.బి.సి.డి వర్గీకరణ రైతు కూలీలకు ఆత్మీయ భరోసా వంటి పథకాలు చరిత్రఆత్మకం పేదవాడి కలను తీర్చాలని ఉద్దేశంతో ఒకోక్కరికి 6 కిలోల చొప్పున నాణ్యమైన సన్నబియ్యన్ని అందిస్తున్నామని వారు అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు, రాకేష్ శేట్కర్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, భోజీ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఆనంద్ స్వరూప్ శేట్కర్ మున్సిపల్ మాజీ ఛైర్మెన్, దారం శంకర్ సెట్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్,తాహెర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు, తదితర మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు,కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కథా సంపుటి "వెలుగుల వెనుక" పుస్తక పరిచయం






రామగుండం జులై 12, (నిజం న్యూస్)సిపిఐ,ఏఐటియుసి నాయకులుతెలంగాణ అభ్యుదయ రచయితల సంఘం, నవ చేతన పబ్లిషింగ్ హౌస్ ప్రచురించిన వేల్పుల నారాయణ రాసిన కథా సంపుటి "వెలుగుల వెనుక" పుస్తక ఆవిష్కరణ,పరిచయ కార్యక్రమం శనివారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్ లో సిపిఐ, ఏఐటియుసి ఆద్వర్యంలో జరిగింది. ఇట్టి కార్యక్రమంలో.. ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్,సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు,రచయిత వేల్పుల నారాయణ పుస్తకాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఇట్టి పుస్తకం లో రచయిత వేల్పుల నారాయణ సింగరేణి లో కార్మికుల కష్టాలను,వారి హక్కుల సాధన కోసం నిర్వహించిన పోరాటాలను వివరించారని,ఇట్టి పుస్తకం కార్మికులు, కవులు,కళాకారులు ఆదరించి చదవాలని వారు పేర్కొన్నారు.ఇంకా ఈ పుస్తక పరిచయ కార్యక్రమం లో సిపిఐ,ఏఐటియుసి నాయకులు తాళ్ళపెల్లి మల్లయ్య,మాటేటి శంకర్, తొడుపునూరి రమేశ్ కుమార్,టి.ఆర్.సుందర్ రాజ్, ఎజ్జ రాజయ్య, ఎన్.రామక్రిష రావు, పడాల కనకకనకరాజు,బూడిద మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# పెద్దపల్లి:14న అగ్నివీర్ అభ్యర్థులకు మెడికల్ క్యాంపు:కలెక్టర్




రామగుండం జూలై 12, (నిజం న్యూస్) పెద్దపల్లి: ఈనెల14న అగ్నివీర్ అభ్యర్థులకు మెడికల్ క్యాంపు: కలెక్టర్. జూలై 14న అగ్నివీర్ ఎస్.ఏ.సి.జి.డి అభ్యర్థులకు పెద్దపల్లి ప్రభుత్వ ఐటిఐలో ఉచితంగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రకటనలో తెలిపారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని అగ్నివీర్ అభ్యర్థులకు 18 రకాల మెడికల్ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. కళ్ళు,పళ్ళు,చెవి, ముక్కు సంబంధించిన పరీక్షలను ప్రముఖ వైద్య నిపుణులు చేస్తారని,హైట్,వెయిట్ చెస్ట్ లాంటి పరీక్షలు కూడా ఉంటాయన్నారు.

# జడ్చర్లలో పోలీసుల కాటన్ సెర్చ్



జడ్చర్ల మున్సిపాలిటీలొని 14 వార్డులో శనివారం డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ కమలాకర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. గుర్తింపు పత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. డీఎస్పీ మాట్లాడుతూ.. కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, విద్యార్థులు గంజాయికి దూరంగా ఉండాలన్నారు. సైబర్ క్రైమ్ గురించి కాలనీవాసులకు అవగాహన కల్పించారు. ఇళ్లను అద్దెకు ఇచ్చే ముందు ఆధార్ కార్డు తీసుకోవాలన్నారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం



జడ్చర్ల జూలై12, (నిజం చెపుతాం) మహబూబ్నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ ఆధ్వర్యంలో,ఈరోజు రాష్ట్ర నూతన అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావుని రాష్ట్ర కార్యాలయంలో కలిసి సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు జడ్చర్ల పట్టణ అధ్యక్షులు అమరనాథ్ గౌడ్,కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలకృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బాల త్రిపుర సుందరి జిల్లా ఉపాధ్యక్షులు రాపోతుల శ్రీనివాస్ గౌడ్ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు కొంగలి శ్రీకాంత్ , జిల్లా అధికార ప్రతినిధి బాలవర్ధన్ గౌడ్ జిల్లా అధికార ప్రతినిధి నరసింహులు జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సాహితి ,యువ మోర్చా జిల్లా జనరల్ సెక్రటరీ శ్రీనాథ్ , వోర్స్ నరేష్ , విశ్వనాథ్ బొట్టు శ్రీను . పాలుగోన్నారు

# సంస్కృతి సాంప్రదాయాలను గుర్తు చేసిన గోరింటాకు వేడుకలు..



రామగుండం జులై 12, (నిజం న్యూస్) రామగుండం బిజెపి ఇన్చార్జి కందుల సంధ్యారాణిస్థానిక మార్కండేయ కాలనీలో లక్ష్మీ గణపతి మిత్ర మండలి ఆధ్వర్యంలో..జరిగిన గోరింటాకు వేడుకల్లో బిజెపి రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి.ముఖ్య అతిథిగా హాజరై మహిళా మణులతో గోరింటాకు వేడుకలో..ఆట పాటలతో సందడి చేశారు.ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ...మన భారతీయ సంస్కృతిలో గోరింటాకు పండుగ అనేది,తరతరాలుగా వస్తున్న ఒక సాంప్రదాయ ఆచారం అని తెలియజేసారు.ఆషాడ మాసంలో ఇటువంటి కార్యక్రమాలు పాతతరం నుండి,కొత్త తరం వరకు మనసంప్రదాయాలను బతికించేందుకు దోహదపడతాయి అన్నారు.ఈ కార్యక్రమంలో..వీణా, సత్య,వినోద,స్వాతి, శ్రీదేవి,పద్మ,రాధిక,ప్రభ, రాజ్యలక్ష్మి,సంధ్య, శ్రీలత,రమ్య,సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇందారం గ్రామంలో కొత్త వ్యక్తులు ఎవరు వచ్చిన వారి వివరాలు పోలీస్ వారికి తెలియజేయాలి





రామగుండం జులై 12, (నిజం న్యూస్) ప్రతి 2 వీలర్ వాహనదారుడు ఖచ్చితంగా హెల్మెట్ ధరించాలి..ఇట్టి కార్యక్రమంలో..వాహన తనిఖీలు నిర్వహించి 70 టూ వీలర్,05 ఆటో మరియు ఇతర వాహనాల పేపర్లు చెక్ చేసి సరియిన వాహన పత్రాలు లేని వారికీ జరిమానాలు విధించడం జరిగిందిచట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలి పెట్టేది,ఉపేక్షించేది లేదు.అసాంఘిక కార్యకలపాలకు పాల్పడే వారిని తప్పకుండా జైలు కు పంపిస్తాం. సిపి రామగుండం మరియు డిసిపి ఆదేశాల ప్రకారం రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ జైపూర్ సబ్ డివిజన్ లోని,జైపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇందారం గ్రామంలో పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ పాల్గొని,గ్రామ ప్రజలతో ప్రజలతో మాట్లాడి ఈ ప్రాంతంలో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది.ఏదైనా సమస్య విషయంలో డయాల్ 100 కాల్ కాని,స్థానిక పోలీసు వారికి సమస్య తెలిపినప్పుడు, సమాచారం అందించినప్పుడు జైపూర్ పోలీస్ వారు ఎలా ప్రతిస్పందిస్తున్నారని, భద్రత పరమైన విషయాలపై,పోలీసుల పనితీరుపై అక్కడి వారిని అడిగి తెలుసుకున్నారు.ఈ ప్రాంతంలోని రౌడీషీటర్స్,సస్పెక్ట్ షీట్స్ లకు కౌన్సిలింగ్ నిర్వహించి వారి ప్రస్తుత పరిస్థితి,జీవన విధానం ను అడిగి తెలుసుకుని ప్రజా జీవనానికి భంగం కలిగించిన,చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.గంజాయి అక్రమ రవాణా,నిల్వ,సరఫరా పై నిఘా,నియంత్రణలో భాగంగా ఇందారం లోని అనుమానస్పద ప్రాంతాలను మరియు ఇండ్లను,ఇంటి పరిసరాలను నార్కోటిక్ డాగ్ తో తనిఖీలు నిర్వహించడం జరిగింది. వాహనాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ...చట్ట ప్రకారం ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలగకుండా జీవించే ప్రజలకు పోలీస్ ఎప్పుడు అందుబాటులో ఉంటుంది.వారికీ సహాయ సహకారం అందిస్తాం వారికీ అండగా ఉంటాం అన్నారు.అదేవిధంగా చట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలి పెట్టేది,ఉపేక్షించేది లేదు అని,అసాంఘిక కార్యకలపాలకు పాల్పడే వారిని తప్పకుండా జైలుకు పంపిస్తామని ఏసిపి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో..జైపూర్ ఏసిపి ఏ.వెంకటెశ్వర్లు, శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వేణు, చందర్,జైపూర్ ఎస్ఐ శ్రీధర్,శ్రీరాంపూర్ ఎస్. ఐ సంతోష్ లు,టి ఎస్ ఎస్ పి పోలీస్ మరియు సర్కిల్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనంపై గంజాయి తరలిస్తున్న మహిళ అరెస్ట్



ములుగు జిల్లా ప్రతినిధి జూలై 12,(నిజం చెపుతాం) ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం లోనిచిన్నబోయినపల్లి గ్రామ నుండి ఏటూర్ నాగారంలోని యువతకు అమ్మేందుకు గంజాయి తరలిస్తున్నారనే నమ్మదగిన సమాచారం రాగా ఏటూర్ నాగారం ఎస్సై, ఎన్.రాజ్ కుమార్ తన సిబ్బందితో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆశ్రమ గిరిజన బాలికల ఉన్నత పాఠశాల వద్ద మాటు వేసి ఉండగా ఛిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన ఎస్.కె. నిఖత్ అనే మహిళా హన్మకొండ బస్టాండ్ లో వాహదుల్లా అనే వ్యక్తి దగ్గర కొని ఛిన్నబోయినపల్లి కి బస్సు లో వచ్చి,అక్కడి నుండి స్కూటీ పై ఏటూరునాగారం వై జంక్షన్ వైపు వస్తుండగా పోలీసులకు పట్టుబడింది. అట్టి మహిళ వద్ద నుండి పోలీసువారు 230గ్రాముల ఎండు గంజాయి, యమహా స్కూటీ, మరియు సెల్ ఫోన్‌లిలి స్వాదీనం చేసుకొని సదరు మహిళను ఏటూరునాగారం సి ఐ అనుముల శ్రీనివాస్ రిమాండ్ నిమిత్తం కోర్టు లో కు తరలించారు. యువత గంజాయి, డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ఇటువంటి నేరాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తప్పవని శ్రీ శివమ్ ఉపాధ్యాయ ఏ ఎస్ పి ఏటూర్ నాగారం గారు తెలిపినారు. గంజాయి ని అమ్ముతున్న మహిళా ను చాకచక్యంగా పట్టుకున్న ఏటూరునాగారం %హా×% రాజకుమార్ ను %ూూ్రా% ఏటూరునాగారం గారు అభినందిచారు.

# బొజ్జ నారాయణ చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించిన బీసీ సంఘం నాయకులు

## - బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి జులై 12( నిజం న్యూస్)వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో కాకతీయ యూనివర్సిటీ ఎస్సై బొజ్జ రవీందర్ తండ్రి బొజ్జ నారాయణ (రిటైర్డ్ ఏ ఎస్ ఐ)దశదిన కర్మ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్, రాష్ట్ర నాయకులు బొమ్మగాని యాదగిరి గౌడ్ లు పాల్గొని నారాయణ చిత్ర పటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మరియు గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బొనగాని యాదగిరి గౌడ్, బీసీ సంఘం వరంగల్ జిల్లా నాయకులు నాసు సుధాకర్ ముదిరాజ్, మేరుగు బాబు యాదవ్, అర్శ సదానందం తుపాకుల రవి ముదిరాజ్, నర్సంపేట మండల నాయకులు నూనె రంజిత్ కుమార్ ముదిరాజ్, మారపాక రమేష్ ముదిరాజ్ లతో పాటు బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయానికి పునర్నిర్మాణం



జడ్చర్ల జులై 12 (నిజం చెపుతాం) జడ్చర్ల మండలంలోని రాజీవ్ నగర్ కాలనీ లో హనుమాన్ దేవాలయం గుడి కమిటీ సభ్యులతో పునర్నిర్మాణం భాగంగా శివాలయం గుడి సీతారాముల వారి గుడి ఆంజనేయ స్వామి గుడి ఈరోజు ముగ్గు పోయడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవాలయ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి కమిటీ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లను

## - ఏదుల మండలం కాంగ్రెస్ కమిటీ



ఏదుల మండలం రిపోర్టర్ జూలై 12 (నిజం చెపుతాంతెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌కు ఆమోదం తెలపడం ఎంతో హర్షించదగ్గ పరిణామమని ఏదుల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్షం వ్యక్తం చేస్తూ శుక్రవారం అంబేద్కర్ చౌరస్తాలో సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్ కి, స్థానిక ఎమ్మెల్యే మెగా రెడ్డికి శుభాకాంక్షలు తెలియ చేశారు. వారు మాట్లాడుతూ.. రాజ్యాంగ రక్షణ బీసీలకు లేదనే ఆలోచన ఉన్న సమయంలో, ఇప్పుడు అలాంటి భావన తొలగిపోవడానికి ఆస్కారం ఏర్పడిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో ఈ నిర్ణయం తీసుకుందన్నారు..ఈ కార్యక్రమంలో ఏదుల గ్రామ ఉపాధ్యక్షుడు మల్లయ్య నరేందర్ రెడ్డి గువ్వల మహేష్ సైదులు నిరంజన్ బోయ ఉష కాంతయ్య కురుమయ్య శ్రావణ్ మహేష్ పాపయ్య మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

వలిగొండ జూలై 12 (నిజం చెపుతాం) అరూర్ 33/11 కెవి సబ్ స్టేషన్ లో అదనపు 33 కెవి ఫీడర్ ఏర్పాటు కోసం బే ఎక్స్ టెన్షన్ చేసే పని ఉన్నందున 13వ తేదీ ఆదివారం సమయం మధ్యాహ్నం 1 గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఆరూరు, వెలువర్తి, పులిగిల్ల సబ్ స్టేషన్ పరిధిలోగల అన్ని గ్రామాలకు, ఆరూరు, జంగారెడ్డి పల్లి, అప్పారెడ్డి పల్లి, నర్సయ్యగూడెం, గుర్నాథ్ పల్లి, పులిగిల్ల, గోలిగూడెం, లోతుకుంట, వెలువర్తి, కేర్చిపల్లి, ముద్దపురం, మత్స్యగిరి గుట్ట తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని వినియోగదారులు సహకరించగలరని వలిగొండ విద్యుత్ శాఖ ఏఈ జె. నరసింహా ఒక ప్రకటనలో తెలిపారు.

# నీరు వృధాగా పట్టించుకోని అధికారులు



ఏదుల మండలం రిపోర్టర్ జూలై 12(నిజం చెపుతాం) ఏదుల మండల కేంద్రంలోని ఎర్రగడ్డ కాలనీలో పైప్ లైన్ లీకేజీ కావడం వలన నీరు వృధాగా వెళ్ళిపోతుంది. కానీ అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదు ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు. బాట సారులు రోడ్డుపై వెళ్లడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. దయచేసి అధికారులు పట్టించుకోని పైప్ లైన్ మరమ్మత్తులు చేయాలని ప్రజల ఆవేదన. ఈ లీకేజీ నీరు ఇండ్లలోకి వెళు _న్నాయి, కాలనీవాసులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు.

# బిందుశ్రీకి ఎన్టీఆర్ అవార్డు అందజేత



ఆత్మకూర్(ఎం) జులై 12(నిజం చెపుతాం) పల్లెర్ల గ్రామానికి చెందిన తండ పాండు గౌడ్ కళ్యాణిల కూతురు కుమారి బిందుశ్రీ త్యాగరాయ గానసభ చిక్కడపల్లి హైదరాబాదులోని తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ లో కూచిపూడి నాట్య కళా రంగంలో విశిష్టమైన కృషి చేసినందున విశ్వవిఖ్యాత నటరత్న పద్మశ్రీ డాక్టర్ శ్రీ నందమూరి తారక రామారావు జాతీయ పురస్కారంతో సత్కరించడమైనది ఎన్టీఆర్ మరియు పి వి జయంతి ఉత్సవాలు 2025 ప్రశంస పత్రము ఉత్తమ నాట్య కారిని అవార్డు అందజేశారు. బిందుశ్రీ మాట్లాడుతూ నాకు నాట్యం నేర్పుతు అన్ని విధాలుగా నాకు అండగా ఉంటున్నా మాస్టర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మీఆశీర్వాదం తో భవిష్యత్తు లో మరెన్నో అవార్డులు అందుకుంటా అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ రమేష్ రాజు ,తదితరులు పాల్గొన్నారు

# చట్ట సభల్లో యాదవులకు ప్రాధాన్యత ఇవ్వాలి

**- గనవేని మల్లేష్ యాదవ్**

జగిత్యాల జిల్లా జూలై 12(నిజం చెపుతాం)అత్యధిక జనాభా ఉన్న కులాల్లో రాష్ట్రంలోనే రెండవ స్థానంలో ఉన్న యాదవులకు జనాభా దమాషా ప్రకారం చట్ట సభల్లో యాదవులకు ప్రాధాన్యత దక్కే వరకు పోరాటం చేస్తామని యాదవ సంఘం అడహాక్ కమిటీ జగిత్యాల జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ అన్నారు..రాయికల్ మండలం మూటపల్లి గ్రామంలో యాదవ సంఘ సమావేశం జరగగా ఇట్టి సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మ్యాదరవేని రామంజనేయులు యాదవ్ పంచతి శంకర్ యాదవ్ లతో కలిసి పాల్గొని సభ్యత్వ నమోదుతో సంఘ బలోపేతం, సమస్యల పరిష్కారం,న్యాయంగా యాదవులకు దక్కాల్సిన హక్కుల సాధన తదితర విషయాలు చర్చించారు..అనంతరం మూటపల్లి గ్రామ యాదవ సంఘ సభ్యులు మొత్తం 19 మంది సభ్యత్వం తీసుకోగ వారికి



ఇంచార్జిలతో కలిసి సభ్యత్వ రసీదులందించిన జిల్లా అధ్యక్షుడు గనవేని మల్లేష్ యాదవ్ ..ఈ కార్యక్రమంలో..గోనే నరేష్, దానవేణి రాజు, గోనే రాజ మల్లయ్య, గోనే సోమయ్య, గోనే మహేష్ తదితరులు పాల్గొన్నారు..

# నేరస్థులకు శిక్షలు పడేవిధంగా కృషి చేయాలి

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 12 (నిజం చెపుతాం)శనివారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ పెండింగ్ కేసులపై దృశ్య సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్, మిస్సింగ్ కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు అండగా ఉండాలని, అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులు పరిమితలిమిట్లో ఉండాలని. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి, 60 రోజుల్లో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలి. ప్రతి అధికారికి పూర్తి ఇన్వెస్టిగేషన్, స్టేషన్ మేనేజ్మెంట్ తెలిసి ఉండాలని, ప్రతిరోజు కేసులను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. కేసులను అన్ని కోణాలలో ఇన్వెస్టిగేషన్ చేసి కేసు ఫైనల్ చేయాలని సూచించారు. లాంగ్ పెండింగ్ కేసులు త్వరగా చేదించాలి అని తెలిపారు. లాంగ్ పెండింగ్ కేసుల ఛేదనకు ప్రత్యేక ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉండాలని సీఐ లకు సూచించారు. పోక్సో, అత్యాచార కేసులలో జిల్లా భరోసా



సేవలను వినియోగించుకొని, బాధితులకు మెడికో, లీగల్ సేవలను అందిస్తూ, వీలైనంత త్వరగా ఇన్వెస్టిగేషన్ పూర్తి చేయాలని, దోషులను న్యాయస్థానం ముందు ప్రవేశపెట్టాలని అన్నారు. ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ యాప్స్, ఆన్లైన్ మోసాలు, డ్రగ్ దుర్వినియోగం మరియు ట్రాఫిక్ రూల్స్ పై జిల్లా ప్రజలలో, విద్యాసంస్థలలో కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా అవగాహన కల్పిస్తూ ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో డిసిఆర్బి ఎస్సై, తిరుపతి రెడ్డి, ఐటి కోర్, డిసిఆర్బి, కమ్యూనికేషన్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్ర సాంకేతిక నూతన పద్ధతుల ద్వారా కేసుల పరిష్కారానికి కృషి చేయాలి...

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 12 (నిజం చెపుతాం)శనివారం రోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ పని విభాగాల నిర్వహణలో భాగంగా జిల్లాలోని అన్ని పోలీస్స్టేషన్లో కానిస్టేబుళ్లకు పోలీస్టేషన్ రైటర్స్, సీసీ టీఎన్ఎస్ రైటర్లు,కొత్త పోలీసు సిబ్బందికి శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీస్టేషన్ లో కేసులు పెండింగ్ లేకుండా పనిచేయాలని, ఎప్పటికప్పుడు కేసు వివరాలు సి సి టి ఎన్ ఎస్ అంతర్జాలంలో నమోదు చేయాలని కేసుల యొక్క పరిశోధనలో నాణ్యతను పెంచి ఎఫ్.ఐ.ఆర్ నుండి చార్జ్ షీట్ రిపోర్ట్ వరకు ఉండవలసిన మెలకువలు గురించి అసగా ఎఫ్.ఐ.ఆర్ , పంచనామా , నేరస్తుల ఒప్పుకోలు పంచనామా స్టేట్మెంట్ రికార్డు చేయు విధానము అటువంటి విషయాలను శిక్షణ ద్వారా క్షుణ్ణంగా నేర్చుకోవాలని. నూతన చట్టాలపై అవగాహన కల్పించి జరిగినటువంటి నేరానికి మరియు నేర స్థలానికి ఏ చట్టం అన్వయిస్తుంది అనే విషయంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, సాంకేతికత జత చేయడం విషయాలను నూతన టెక్నాలజీని వాడుకునే విషయంలో ఏ ఏ పద్ధతులను వాడవలెను తెలియజేశారు పాత కేసుల యొక్క విచారణలో ఉన్నటువంటి విషయాలు తెలియపరచి చార్జ్ షీట్ రిపోర్ట్ కోర్టులో సమర్పించే వరకు ఫారెన్సిక్ సైన్స్ ను వాడుకునే విధివిధానాలను మరియు కోర్టులో వేసే చార్జ్ షీట్ తయారుచేసి విధివిధానాలను కూడా తెలియజేయడం జరిగింది.ఇట్టి శిక్షణను మూడు రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తదుపరి స్టేషన్ రైట్స్ సంబంధిత



పోలీస్టేషన్లో వెళ్లిన తర్వాత తమ సిబ్బందికి మరియు సంబంధిత అధికారులకి ఇట్టి శిక్షణ కాలంలో నేర్చుకుంది సవివరంగా వివరించి తెలియజేయాలని తెలియజేశారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కేసులలో పరిపక్వతను సాధించాలని శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందికి అన్ని రకాలుగా శిక్షణ అందజేసి నిష్ణాతులను చేయడం జరుగుతుందని సూచించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిష్ణాతులైన సిబ్బందిచే ప్రత్యేకంగా శిక్షణను అందజేయడం జరుగుతుందని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని కేసుల దర్యాప్తును త్వరగా పూర్తి చేయాలని ఎస్పీ అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై, ఐటి కోర్ టెక్నికల్ టీం సిబ్బంది, గోవింద్, రవీందర్ బాబు, పోలీసు సిబ్బంది మహిళా సిబ్బంది తదితరులుఉన్నారు.

# గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని సన్మాన కార్యక్రమం

**- బిజెపి మండల పట్టణ పార్టీ ఆధ్వర్యంలో.**

నేరేడుచర్ల, జూలై 12(నిజం చెపుతాం న్యూస్):రాష్ట్ర బిజెపి పార్టీ ఆదేశాల మేరకు గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నేరేడుచర్ల బిజెపి కార్యాలయంలో పట్టణ %డ% మండల బిజెపి అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి, చింతకుంట్ల రాజేష్ రెడ్డి ల అధ్యక్షతన జరిగిన గురుపూజోత్సవ సన్మాన కార్యక్రమంలో వివిధ రంగాలు అయిన వ్యవసాయ వృత్తి పోలిశెట్టి లక్ష్మీ, విద్యారంగం పోరెడ్డి శ్రీరాంరెడ్డి, క్రీడారంగం నామిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పత్రికారంగం తడకమల్ల స్వామి, యోగ గురువు గన్నా నర్సయ్య, అర్చకత్వం ఇరువంటి శ్రీనివాస శర్మ, చిత్రలేఖనం ఇంజమూరి చందు, ఆరోగ్యశాఖ ఆశావర్కర్ నకిరకంటి యశోద, సన్నాయి మేళం కామల్ల ఎంకులు, గానకళ దొంతగాని వెంకటేశ్వర్లు, కోలాటం తాళ్ల ఇంద్రారెడ్డి, చౌదక వృత్తి రువ్వ నరసయ్య , కార్మికరంగం వట్టె దేవమ్మ, రంగస్థల రంగం గొట్టె వెంకటేశ్వర్లు లకు బిజెపి కుటుంబ సభ్యులు గౌరవంగా శాలువాతో సన్మానించి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ ప్రధాన కార్యదర్శులు పల్లెపంగు వీరబాబు, కాలం నాగయ్య, ఏమిరెడ్డి



శంకర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షులు జూలూరి అశోక్, గంధం శావయ్య, సీనియర్ నాయకులు బాల వెంకటేశ్వర్లు, ఉరిమళ్ళ రామ్మూర్తి, కార్యదర్శి బుస్సా విమల, మండల శక్తి కేంద్ర ఇన్చార్జులు ఆకుల జగతయ్య, నందిపాటి హిందూజా, పుల్లెంల సతీష్, బూత్ అధ్యక్షులు చెంచల కిరణ్, పట్టణ, మండల నాయకులు నారద మోహన్ రెడ్డి, కార్యకర్త వినయ్, కృష్ణవేణి, ఆఫీస్ ఇన్చార్జి దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ సాయుధ పోరాట యోధులు దొడ్డ నారాయణరావు మరణం వామపక్ష ఉద్యమాలకు తీరని లోటు

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు**

గరిడేపల్లి జూలై 12(నిజం చెపుతాం) కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు స్వాతంత్ర సమరయోధులు కామ్రేడ్ దొడ్డ నారాయణరావు మరణం కమ్యూనిస్టు ఉద్యమాలకు పేద ప్రజలకు తీరని లోటని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం రోజు అనారోగ్య కారణాలతో అమరులైన కామ్రేడ్ దొడ్డా నారాయణరావు భౌతిక కాయాన్ని గరిడేపల్లి మండల సిపిఐ పార్టీ నాయకులు సందర్శించి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా ఉద్యమాలలో తుపాకీ చేత పట్టుకొని పేద ప్రజల పక్షాన పోరాటం చేసి, అజ్ఞాత జీవితం గడటమే కాకుండా జైలు జీవితాన్ని కూడా గడిపిన చరిత్ర ఆయనదని ఆయన అన్నారు. పేద ప్రజలకు ఈ ప్రాంతం లో వేలాది ఎకరాల భూములను పంచి పెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ప్రత్యక్ష ఎన్నికలలో పాల్గొని చిలుకూరు గ్రామ సర్పంచ్ గా, ఎంపీపీగా, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్



గా, జిల్లా కోపరేటివ్ బ్యాంకు డైరెక్టర్గా, అనేక పదవులను అలంకరించి పేద ప్రజలకు సేవ చేసిన గొప్ప వ్యక్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి కడియాల అప్పయ్య మండల సిపిఐ కార్యవర్గ సభ్యులు త్రిపురం సుధాకర్ రెడ్డి, ఎల్ల అంజి రెడ్డి, ప్రతాని సైదులు, తిరగమల్ల కిరణ్, కట్ట అశోక్, పగడాల శీను, కుందూరు వెంకట్ రెడ్డి, పోకల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్లు హర్షణీయం..





**- పందెం సుఖేందర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు**

వనపర్తి శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి ఆదేశానుసారం ఏదుల మండల కేంద్రంలో అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ క్యాబినెట్ ఆమోదించినందుకు ఏదుల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు అందరు కలిసి ఘనంగా సంబరాలు చేసుకోవడం జరిగింది.42 శాతం రిజర్వేషన్ క్యాబినెట్ ఆమోదించినందుకు ఏదుల మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పందెం సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ చేయడానికి ఎన్నో ప్రభుత్వాలు మారాయి కానీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ క్యాబినెట్ గురువారం రేవంత్ రెడ్డి సర్కార్ ఆమోదం తెలిపింది.బీసీల పట్ల తమకున్న నిబద్ధతను చాటుకుంటూ 42 శాతం రిజర్వేషన్ అమలుపరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ కు మల్లికార్జున్ ఖర్గే కి సోనియా గాంధీ కి రాహుల్ గాంధీ కి రేవంత్ రెడ్డి కి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ మేఘారెడ్డి గారికి వనపర్తి ఏదుల మండలం నుంచి నుంచి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు.కార్యక్రమంలో జూపల్లి శేఖర్ రావు, జూపల్లి నిరంజన్ రావు, కిల్లె బీరయ్య, నరసయ్య, పగడాల రవి, బంకల కాసిం, బంకల గిరిబాబు, బంకల రాములు, బందారు బుచ్చన్న బందారు కరుణాకర్, బయలు కోడిగంటి నాగన్న, బంకల శ్రీనివాసులు, దండు వేణు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

# బాసర ఐఐఐటిని అభివృద్ధి చేస్తాం...

(నిజం చెపుతాం)ఈ రోజు కడం మండల కేంద్రంలో సమావేశం జరిగింది ఈ సందర్భంగా కడం సెక్టర్ అంగన్వాడి టీచర్స్ ఏఐటీయూసీ సంఘం నుండి సిఐటియు సంఘంలో చేరడం జరిగింది వీరికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెనసురేష్ సిఐటియు కండువా కప్పి ఆహ్వానించడం జరిగింది రాజేశ్వరి మాట్లాడుతూ అంగన్వాడి సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహిస్తున్న సిఐటియు సంఘంతో పనిచేయడానికి మీ సిద్ధంగా ఉన్నామని తెలియడం జరిగింది. ఇప్పటికే మే నెల సెలవులు, సాధించుకున్న ఘనత సిఐటియు ఉంది.అంగన్వాడి మినీ టీచర్స్ మెన్ టీచర్స్ అప్ గ్రేట్ చేయడం జరిగింది.సిఐటియు పోరాట ఫలితమే సమస్యలు పరిష్కరించే ఘనత సిఐటియు ఉందని తెలియజేయడం జరిగింది.ఈరోజు నుంచి మేము సిఐటియు సంఘం తో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని ఆమె చెప్పడం జరిగింది అంగన్వాడి టీచర్స్ కు రాష్ట్ర ప్రభుత్వం ఫేస్ కాపర్ విధానాన్ని తీసుకురావడం వల్ల అంగన్వాడి టీచర్స్ సెల్ ఫోన్ పనిచేయకపోవడం ఆన్లైన్ నెట్ రాకపోవడం, వల్ల ఇబ్బందులు ఉన్నాయి, ఇప్పటికే జిల్లాలో ముధోల్ ప్రాజెక్టులో 45 మందికి నోటీసులు ఇవ్వడం సిఐటియు ఖండిస్తుంది. ఈ విధానాన్ని వెంటనే



రద్దు చేయాలి. పెండింగ్ లో ఉన్న జీతాలు విడుదల చేయాలి.కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడి యూనియన్ (సిఐటియు) ప్రాజెక్ట్ నాయకురాలు గీత, సత్య, కడెం సెక్టార్ నాయకులు గంగామణి గంగవ్వ రేఖ,గంగవ్వ, రామ, పుష్పలత, సుమలత,బి కరుణ, హరిప్రియ సుజాత,అరుణ,లలిత, జి అరుణ, విజయసుగుణ లక్ష్మి సుమలత, శ్రీవాణి,అంజలి, సుజాత వనిత, బెల్లల్ సెక్టర్ అంగన్వాడి టీచర్ బపెందర్,తదితరులు పాల్గొన్నారు

# విద్యాభివృద్ధి లో భాగస్వామ్యులు కావాలి









**- ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 12 (నిజం చెపుతాం)చైతన్య సెంట్రల్ స్కూల్ పూర్వపు విద్యార్థులు మహబూబ్ నగర్ విద్యాభివృద్ధి లో భాగస్వామ్యులు కావాలి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. ఏనుగొండ లోని చైతన్య సెంట్రల్ స్కూల్ 1995 వ బ్యాచ్ కు చెందిన పదవతరగతి పూర్వపు విద్యార్థుల సమ్మేళనం ఏనుగొండ లోని చైతన్య సెంట్రల్ స్కూల్ లో జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చైతన్య సెంట్రల్ స్కూల్ లో చదువుకొని వివిధ ఉన్నత స్థాయిలో స్థిరపడిన మీరందరూ కూడా సమాజానికి ఎంతోకొంత తిరిగి ఇవ్వాలని ఆయన సూచించారు.వివిధ దేశాల్లో స్థిరపడ్డ మీరంతా కూడా,పుట్టిపెరిగిన ఈ మహబూబ్ నగర్ కు ఏదైనా ఒక మేలు చేయాలన్నారు.మహబూబ్ నగర్ అన్ని రంగాల్లో ఫస్ట్ ఉండాలని ఒక విజన్, ఒక కల అని, అందుకే మహబూబ్ నగర్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతున్నామని ఆయన గుర్తు చేశారు. చైతన్య సెంట్రల్ స్కూల్ కు చెందిన 1995 బ్యాచ్ కు చెందిన పూర్వపు విద్యార్థులు ఏనుగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న 15 మంది పేద విద్యార్థులకు మెంటర్స్ గా వ్యవహరించేందుకు తాముతమ తాము ముందుకు వచ్చి ఒప్పుకోవడం సంతోషంగా ఉందన్నారు. గత సంవత్సరం ఇన్ఫోసిస్ వారిని ఈ విషయంలో తాను సంప్రదించడం జరిగిందన్నారు.వారు అంతగా ఆసక్తి చూపించలేక పోయారని చెప్పారు. నేడు ఎంతో శుభదినం అన్నారు .

# ఈ నెల 15, 16వ తేదీల్లో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటన

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు రెండు రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. ఈ నెల 15, 16వ తేదీల్లో దేశ రాజధాని ఢిల్లీలో పలువురు కేంద్ర మంత్రులతో భేటీ సహా వేర్వేరు కార్యక్రమాలకు ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. రాష్ట్రంలో చేపడుతున్న వివిధ ప్రాజెక్టులు, కేంద్ర నిధులపై సీఎం వారితో చర్చించనున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం తన ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు.

# బాసర ఐఐఐటి ని అభివృద్ధి చేస్తాం....



**- మంత్రి కొండా సురేఖ**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 12 (నిజం చెపుతాం) బాసర రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జీ టెక్నాలజీ (ఆర్జీయూకేటీ)ని మరింత అభివృద్ధి చేస్తామని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం ఆమె బాసర పర్యటన సందర్భంగా యూనివర్సిటీ అభివృద్ధిపై ఆర్జీయూకేటీలో విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయంలో ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. బాసర ఐఐఐటీలో విద్యార్థులకు ఉత్తమ వసతులు, సాంకేతిక పరిజ్ఞానం కలిగిన విద్యా విధానాలు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. దేశంలోని ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు ఈ యూనివర్సిటీ ప్రతిష్ఠను పెంచుతున్నారని తెలిపారు. యూనివర్సిటీలో ఎటువంటి సమస్యలు ఉన్నా వాటిని తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, బోధన, బోధనేతర అంశాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారని తెలిపారు. త్వరలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో రూ.3.20 లక్షల వ్యయంతో 'ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్' ప్రారంభం కానుందని పేర్కొన్నారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ సమస్యలు తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీ గోడం నాగేశ్, ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, బైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్జీయూకేటీ ఉపకులపతి గోవర్ధన్, ఓఎస్డీ మురళీ దర్శన్, ఆర్డీఓ రత్న కళ్యాణి, ఇతర అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

**- మంత్రులు కొండా సురేఖ, వివేక్ వెంకటస్వామి**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూలై 12(నిజం చెపుతాం) త్రిశక్తులు వెలసిన పవిత్ర బాసర క్షేత్రాన్ని దేశవ్యాప్తంగా గుర్తింపు పొందేలా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం బాసరలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి, బాసర సరస్వతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బాసర చేరుకున్న మంత్రులకు త్రిబుల్ ఐటీ హెలిప్యాడ్ వద్ద జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. అనంతరం బాసర శ్రీ సరస్వతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రులకు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగత పలికి అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి, ఘనంగా సత్కరించారు.టిటిడి ఆధ్వర్యంలో రూ.9.30 కోట్ల వ్యయంతో మరమ్మత్తులు, నిర్మించిన 100 గదుల ధార్మిక వసతి గృహాలను మంత్రులు కొండా సురేఖ, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సంయుక్తంగా ప్రారంభించారు. అలాగే రూ.3.48 కోట్లతో నిర్మించిన కార్యనిర్వాహణ అధికారి (ఈవో) కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు.అనంతరం మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, బాసర పుణ్యక్షేత్రాన్ని యాదాద్రి తరహాలో అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టామని, భక్తుల అవసరాలకు అనుగుణంగా మరుగుదొడ్లు, ఇతర వసతుల కోసం రూ.40 లక్షలు, అదనంగా రూ.1 కోటి మంజూరయ్యాయని పేర్కొన్నారు. వ్యాస మహర్షి తపస్సు చేసిన ఈ ప్రాంతాన్ని ఆధ్యాత్మికతతో పాటు పర్యాటక హబ్ గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి భారీగా భక్తులు బాసరకు వస్తున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పిస్తామని వివరించారు. ఈ సంవత్సరం సమ్మక్క–సారలమ్మ జాతరను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే రానున్న కృష్ణా, గోదావరి పుష్కరాల కోసం పూర్తి స్థాయిలో అభివృద్ధి పనులు, భద్రతా ఏర్పాట్లకు నిధుల కేటాయింపుతో ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. త్వరలోనే ఆలయానికి రెగ్యులర్ ఈవోను, అవసరమైన సిబ్బందిని నియమించనున్నట్టు వెల్లడించారు. గోదావరి పుష్కర ఘాట్లలో ప్రమాదాలు జరగకుండా అన్ని భద్రతా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, బాసర పుణ్యక్షేత్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రైతు భరోసా, సన్నబియ్యం, నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. విద్యా రంగంలో పురోగతికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 10వేల ప్రభుత్వ ఉపాధ్యాయులని నియమించామని వెల్లడించారు. కార్మికుల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని, ఉద్యోగ భద్రత, మినిమమ్ వేజెస్ అందించేలా చర్యలు చేపడతామని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు. విద్య, ఉపాధి, వైద్య రంగాలకు అధిక నిధులు మంజూరు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు.బాసర ఆలయాన్ని ఆధునిక సౌకర్యాలతో ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆలయ అభివృద్ధి ప్రణాళికలపై మంత్రులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అమ్మవారి దేవాలయాన్ని మరింత వైభవంగా తీర్చిదిద్దడం, శాస్త్రీయ వాస్తు ప్రమాణాలకు అనుగుణంగా ఆలయ నిర్మాణం జరగడం, భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విశాలమైన క్యూలైన్ కాంప్లెక్స్, మరిన్ని వసతి గృహాలు నిర్మించడం, తాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్ వంటి మౌలిక సదుపాయాలను విస్తరించడం ప్రణాళికలో భాగంగా ఉన్నాయని చెప్పారు. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని పచ్చదనం పెంపొందింపు, పుష్కరిణి పునరుద్ధరణ, సౌర విద్యుత్ ఆధారిత విద్యుత్ వ్యవస్థ, సాంకేతికత వినియోగంతో సీసీ కెమెరాలు, డిజిటల్ డిస్ప్లేలు, ధార్మిక విద్య ప్రదర్శనలు వంటి ఏర్పాట్లు చేపడతామని తెలిపారు. ప్రజల అభిప్రాయాలు, పండితులు, పురోహితుల సూచనలతో సమన్వయం చేస్తూ ఈ అభివృద్ధిని సమగ్రంగా కొనసాగిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాలలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్న కళ్యాణి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల పుస్తకాన్ని ఆవిష్కరించిన రిటైర్డ్ ఐఏఎస్ పార్థసారథి..



హైద్రాబాద్ జూలై 12 (నిజం చెపుతాం) హైదరాబాద్ ఆంధ్ర మహిళా సభ లా కాలేజ్లో కన్స్యూమర్ ఆక్టివిస్ట్ అండ్ ప్రాక్టీస్ అడ్వకేట్ కన్స్యూమర్ లా ప్రాక్టీస్ అనే అంశంపై మూడు రోజులు శిక్షణ తరగతులను.టిఎంఎ ఇన్స్టిట్యూట్ వారు అడ్వకేట్స్ కు మీడియోటర్ కు ట్రైనింగ్ ప్రారంభించడవైనది ముఖ్యఅతిథిగా రిటైర్డ్ తెలంగాణ స్టేట్ ఎలక్షన్ కమిషనర్ పార్థసారథి మార్గదర్శనం చేశారు. శ్రీమతి మాధవి హైద్రాబాద్ కన్స్యూమర్ కమిషన్ మెంబర్ ఈ కార్యక్రమంలోపాల్గొనారు. షాద్ నగర్ నుండి డిస్టిక్ కన్వీనర్ కమిషన్ మీడియేటర్ సభ్యులు డి. గోపాల్ నారాయణ మూడు రోజులు శిక్షణ లో పాల్గొని సైబర్ నేరాల పుస్తకాన్ని ఆవిష్కరింప చేశారు. అనేకమంది కన్స్యూమర్ ఆక్టిస్టులు క్యాట్కో ప్రతినిధులు అడ్వకేట్స్ శిక్షణలో పాల్గొని 2019 చట్టాన్ని కల్తీ చట్టాలపై జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వేముల శంకర్ లాల్ పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా విజయవంతం!!

**- పాల్గొన్న 60 కంపెనీలు**
**- ముఖ్య అతిథులుగా పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,అసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మీ**
**- భారీగా తరలివచ్చిన నిరుద్యోగ యువతీ,యువకులు**

జన్నారం,జులై 12,(నిజం చెపుతాం న్యూస్) ఖానాపూర్ పట్టణంలోని ఏఎంకె ఫంక్షన్ హాల్ లో బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,అసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా భూక్య జాన్సన్ నాయక్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పనే ధ్యేయంగా ముందుకువెళ్తున్నామని,రానున్న రోజుల్లో నియోజకవర్గ నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తానన్నారు.ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులందరికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఖానాపూర్ నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ఈ మెగా జాబ్ మేళ నిర్వహించి యువతకు ఉపాధి కల్పిస్తున్నామని ఆయన అన్నారు.యువత తమకు అందిన అవకాశాలను అనుకూలంగా మార్చుకుని ఉద్యోగాల్లో రాణించాలన్నారు.కష్టపడి పనిచేయడం అనేది ఒక అలవాటుగా మార్చుకోవాలని,ఏ ప్రాంతంలో అయినా పని చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన తెలిపారు.యువత ఖాళీగా ఉండకుండా తన విద్యార్హతకు తగిన ఉద్యోగం కోసం ఎదురు చూడకుండా వచ్చిన ఉద్యోగంలో ప్రతిభ కనబర్చడం ద్వారా యువత అనుకున్న లక్ష్యాలను సాధించడం సులభం అవుతుందని జాన్సన్ నాయక్ అన్నారు.యువతీ,యువకులు తమ సొంత కాళ్ళ మీద తాము నిలబడి కుటుంబానికి అండగా ఉండాలి అని అన్నారు.నేటి యువతే దేశానికి ఆదర్శం అని అన్నారు.ఖానాపూర్ ప్రజలకు సేవ చేయడమే ఆ దేవుడు నాకిచ్చిన వరం అని వాక్యనిచ్చారు.జాబ్ మేళాలో ఎంపికైన యువతీ, యువకులకు ఇంటర్వ్యూలు నిర్వహించిన కంపెనీలు విద్యార్హతను బట్టి తమ సంస్థల్లో పని చేసేందుకు ఎంపికైన అభ్యర్థులకు ఆయా కంపెనీలు నియామక పత్రాలు అందజేశారు.ఇంతటి చక్కని అవకాశాన్ని కల్పించిన భూక్య జాన్సన్ కి ధన్యవాదాలు తెలిపిన యువతీ, యువకులు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ








నాయకులు,ప్రజాప్రతినిధులతదితరులు పాల్గొన్నారు.

# టాస్క్ శిక్షణా కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే యెన్నం...





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జులై 12 (నిజం చెపుతాం) మహబూబ్ నగర్ పట్టణం లోని రైల్వే స్టేషన్ వద్ద ఉన్న టాస్క్ శిక్షణా కేంద్రాన్ని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా టాస్క్ శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో ఆయన మాట్లాడారు. విద్యార్థులను అడిగి శిక్షణ గురించి వివరాలు తెలుసుకున్నారు.టాస్క్ శిక్షణా కేంద్రంలో ఇచ్చే శిక్షణ చాలా ఉపయోగపడుతుంది అని అందరూ సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలి, సంజీవరెడ్డి, టాస్క్ సిబ్బంది సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులు తరలిస్తున్న వాహనాలను ఆపి డబ్బులు వసూలు చేసే ముఠా ఆరెస్

**- నేరడిగొండ పోలీస్ స్టేషన్ లో 11 మంది పై కేసు నమోదు**
**- నలుగురు నిదితులు అరెస్ట్**
**- నేరడిగొండకు చెందిన చేతన్ సింగ్, జంగిలి,అన్వేష్**
**- ఇచ్చోడ కు చెందిన మసీద్ ఆనంద్..**
**- అదిలాబాదు కు చెందిన మహమ్మద్ మజర్ అరెస్టు**
**- మహారాష్ట్రకు చెందిన పోలిస్ కానిస్టేబుల్ సందీప్ కిరోల్**
**- భారీ బ్లాక్ మెయిలింగ్ దందా గుట్టు రట్టు చేసిన పోలీసులు**
**- వివరాలు వెల్లడించిన ఎస్పీ అఖిల్ మహాజన్**

అదిలాబాద్ జులై 12,(నిజం చెపుతాం న్యూస్) బ్లాక్ మెయిల్ చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్న ముఠా దందాను పోలీసు గుట్టు రట్టు చేశారు.పశువులు తరపు అక్రమంగా పశువులు తరలిస్తున్న వాహనాలను ఆపి డబ్బులు వసూలు చేస్తున్న ముఠాలో 11 మందిపై కేసు నమోదు చేసి నలుగుని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ వివరాలు వెల్లడించారు. ఎస్పీ వెల్లడించిన వివరాల ప్రకారం.. అదిలాబాద్ గుండా రాష్ట్రాల మీదులుగా తరలించేందుకు ముఠా గా ఏర్పడిన వాహనాలను తనిఖీ చేస్తూ వాహన యజమానులను డ్రైవర్ల వద్ద బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు వసూలు చేయడం, డబ్బులు ఇవ్వని ఎడల వారిపై దాడులు చేస్తూ, పోలీసులకు ఫిర్యాదులు చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతూ కొందరు ముఠాగా ఏర్పడి అక్రమాలకు పాల్పడ్డారు. ఈ ముఠాలో మహారాష్ట్ర ఎవత్ మాల్ జిల్లా కానిస్టేబుల్ సందీప్, జిల్లా కేంద్రంలో చెందిన సంబంధించిన రోహిత్ షిండే అనే వ్యక్తి కీలకంగా వ్యవహరించి ఈ అక్రమ దందాను కొనసాగించారు. అక్రమాలకు పాల్పడుతున్న ఈ ముఠా లపై కేసు నమోదు చేసి నలుగురిని అరెస్టు చేసినట్లు ఎస్పీ తెలిపారు. నేరడి సంబంధించిన చేతన్ కుమార్, అన్వేష్, అదిలాబాదుకు చెందిన మాజర్, ఇచ్చోడ మండల కేంద్రానికి చెందిన ఆనంద్ మొత్తం 11 మందిపై నేరడిగొండ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసినట్టు తెలిపారు. చట్ట వ్యతిరేకంగా దందాలకు పాల్పడి బెదిరింపులకు పాల్పడిన వారి పట్ల కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. బాధితులు ఎవరైనా జిల్లా



పోలీస్ యంత్రాంగాన్ని నిర్భయంగా సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ సీఐ బండార్ రాజు, నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన నల్లమిల్లి వెంకట సుబ్బారెడ్డి పుట్టినరోజు సంబరాలు

నిజం చెపుతాం న్యూస్ బిక్కవోలు ప్రతినిధి జులై 12 తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం బలభద్రపురంలో తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి,మాజీ ఎంపిటిసి నల్లమిల్లి వెంకటసుబ్బారెడ్డి పుట్టినరోజు వేడుక ఘనంగాజరిగింది ఉదయంనుండి అభిమానుల,కార్యకర్తలు,నాయకులు,గ్రామప్రజలు సుబ్బారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేయడానికి వస్తుండడంతో ఆయన ఇంటి వద్ద పండగ వాతావరణంనెలకొంది.జిల్లా కార్యనిర్వహణకార్యదర్శిగా జిల్లా, నియోజకవర్గ,మండల,గ్రామ అధికారులతో,నాయకులతోనూ,కార్యకర్తలతోనూ,గ్రామప్రజలతోనూ అతను మమేకమైన ప్రభుత్వంనుండి వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందేలా,గ్రామం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ అందరి తోటి కలిసిపోతూ,కష్టం అంటూ తన దగ్గరికి వచ్చిన వారికి ఎటువంటి పక్షపాతం లేకుండా సాయంఅందిస్తూ ముందుకు సాగిపోతున్న సుబ్బారెడ్డి సేవలు కొనియాడదగినవి.అటువంటి నాయకుడి పుట్టినరోజు కావడంతో అభిమానులకు,కార్యకర్తలకు,గ్రామ ప్రజలకు పండగ రోజుల మారింది ముందుగా అనపర్తి నియోజకవర్గం శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పుష్పమాలవేసి సత్కరించారు. రాష్ట్ర సర్పంచ్ సంఘ అధ్యక్షుడు పడాల వెంకటరామారెడ్డి శాలువతో సత్కరించారు అనంతరం కార్యకర్తలు నాయకులు అభిమానులు గ్రామ ప్రజల మధ్య కేక్ కట్ చేశారు అభిమానుల కోలాహలం,బాణాసంచా కాల్పులు,తీన్మార్ డప్పులతో పుట్టినరోజు సంబరాలు



అంబరాన్నంటాయి ఈ కార్యక్రమంలో జిల్లా,నియోజవర్గ, మండల, గ్రామ,నాయకులు, కార్యకర్తలు,అభిమానులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# గోదావరి సూపర్ ఫాస్ట్ క్సైస్ లో ఆకస్మిక చందు జిల్లా ఎస్పీ...



కాకినాడ జిల్లా సామర్లకోట నిజం బ్యూరో( రామరాజు) జులై 12 : జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాలతో.. ప్రయాణిస్తున్న గోదావరి సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ రైలులో ఆకస్మిక తనిఖీలు.శుక్రవారం రాత్రి గోదావరి ఎక్స్ ప్రెస్ రైలులో సామర్లకోట నుండి రాజమండ్రి వరకు జిల్లా పోలీసులు, జి ఆర్ పి, ఆర్ పి ఎఫ్, ఈగల్ విభాగం సంయుక్తంగా ఈ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. రైలులో గంజాయి ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అడ్డుకట్ట వేసేందుకు రైల్లో ప్రయాణికుల బ్యాగులు తెరిచి, లోపల వస్తువులను క్షుణ్ణంగా పరిశీలించడం, అనుమానం వచ్చిన ప్రయాణికులను, వారి వివరాలు తెలుసుకోవడం తో పాటు రైల్వే స్టేషన్ లో ఉన్న ప్రయాణికుల బ్యాగులను విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. రైలులో ప్రయాణిస్తున్న సమయంలో ప్రయాణికులకు ఎవరిపైన అయిన అనుమానం వస్తే... వేంటనే రైల్వే పోలీసు సిబ్బందికి లేదా ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ తనిఖీలలో సామర్లకోట ఎస్సై డి రమేష్ బాబు, జి ఆర్ పి ఎస్ఐ సత్తిబాబు, కాకినాడ ఈగల్ ఇంచార్జ్ కె ఆంజనేయులు, ఆర్ పి ఎఫ్ ఎస్ ఐ డి ప్రవీణ్ కుమార్, డాగ్ స్క్వాడ్, మహిళా సిబ్బంది, ఈగల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే

బాపట్ల( నిజం చెపుతాం) కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో బాపట్ల పట్టణంలోని 8వ వార్డు జమేదార్ పేటలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు పాల్గొని ఇంటింటికీ వెళ్లి గత ఏడాది కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి,పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కరపత్రాలను ప్రజలకు అందించారు. ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని,వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని నాయకులకు, అధికారులకు సూచించారు. అభివృద్ధిని ప్రతి ఇంటికి చేరవేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంటు మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్,బాపట్ల



నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి,బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు,వార్డు ప్రెసిడెంట్ చింతా యేశోబు, ఆంధ్రయ, నజ్మా,కూచిపూడి ఝాన్సీ రాణి క్లస్టర్ , యూనిట్ , బూత్ ఇన్ ఛార్జ్, వార్డు కమిటీ నాయకులు,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏలేరు నీరు రాక నారుమల్లు వెయ్యక పిఠాపురం నియోజవర్గ రైతులు గగ్గోలు...






**- మంత్రి పవన్ కళ్యాణ్ వెంటనే పిఠాపురం కి రావాలి..**

**- మంత్రి పవన్ జిల్లా కలెక్టర్ రైతులతో సమావేశం ఏర్పాటు చేయాలి**

**- ఈ నెల 16, 17 న జరిగే సిపిఐ కాకినాడ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి**

కాకినాడ జిల్లా పిఠాపురం నిజం బ్యూరో( రామరాజు ) జులై 12 :- ఉభయగోదావరి జిల్లాల్లో రైతులు ఇప్పటికే నారుమల్లు వేశారని కొన్ని ప్రాంతాల్లో ఉడ్పులు కూడా ఊడుస్తున్నారని కానీ పిఠాపురం నియోజకవర్గం 3 మండలాల్లో ఏలేరు కాలవ నీరు సరిపోవడంతో నీరు లేక నారుమల్లు ఎక్కడ వేయలేదని దీంతో రైతులు గగ్గోలు పెడుతున్నారని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు విమర్శించారు శనివారం మధ్యాహ్నం నుండి సిపిఐ కాకినాడ జిల్లా మహాసభల జయప్రదం కోరుతూ పిఠాపురం పట్టణంలో ఇంటింటికి సిపిఐ ప్రచార కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ పిఠాపురం ఎమ్మెల్యేగా రాష్ట్రంలో పవర్ ఫుల్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ గా ఉన్న పవన్ కళ్యాణ్ పిఠాపురంలో రైతులకు న్యాయం చేయడంలో ఘోర వైఫల్యం చెందుతున్నారని మధు అన్నారు రైతు బాగుంటేనే దేశం మన ప్రాంతం బాగుంటుందని అలాంటిది రైతు మానసిక క్షోభ లో ఉన్నారని మంత్రి పవన్ కళ్యాణ్ వెంటనే పిఠాపురం వచ్చి ఇరిగేషన్ అధికారులు జిల్లా కలెక్టర్ రైతులతో సమావేశం నిర్వహించాలని పంటలకు పూర్తి నీరు అందించే విధంగా కృషి చేయాలని మధు అన్నారు ఈ నెల 16 17 తేదీలలో సామర్లకోటలో జరుగు సిపిఐ కాకినాడ జిల్లా ద్వితీయ మహాసభలను జయప్రదం చేయాలని మధు పిలుపునిచ్చారు ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కే బోడకొండ పట్టణ కార్యదర్శి శాఖ రామకృష్ణ నియోజకవర్గ కార్యదర్శి కేశవరపు అప్పలరాజు మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ భవాని ప్రజానాట్యమండలి జిల్లా కన్వీనర్ మడగల రమణ అర్జున్ రావు ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు ఎస్ సూరిబాబు తదితరులు పాల్గొన్నారు

# మహిళల భద్రతకు కట్టుబడి ఉన్న కూటమి ప్రభుత్వం...

**- రంగరాయ వైద్య కళాశాల పారామెడికల్ విద్యార్థినులపై లైంగిక వేధింపుల నిందుతలపై కఠిన చర్యలు**

**-శాసనసభ్యులు వనమాడి కొండబాబ**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు ) జులై 12 :- రంగరాయ వైద్య కళాశాల పారామెడికల్ విద్యార్థినులపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ నిందుతలను అరెస్టు చేసి కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని, లైంగిక వేధింపుల సంఘటనలో నిందితులు లాబ్ అటెండెంట్, లాబ్ టెక్నీషియన్లను తక్షణమే విధుల నుండి సస్పెండ్ చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరిగిందని, మహిళల పట్ల లైంగిక వేధింపుల సంఘటనలు పునరావృతం కాకుండా పోలీసు యంత్రాంగం కఠిన చర్యలు చేపట్టడం జరుగుతుందని, లాబ్ అసిస్టెంట్గా కళ్యాణ చక్రవర్తి తమ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ, లైంగిక వేదింపులకు పాల్పడుతున్నాడని విద్యార్థులు ఫిర్యాదు చేసిన 24 గంటలలో అధికారులు స్పందించి విచారణ చేపట్టి, నిందితుడు కళ్యాణ చక్రవర్తితో పాటు మరో ముగ్గురు సస్పెండ్ చేసి వారిని అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టడం జరిగిందని కొండబాబు పేర్కొన్నారు.

# హరి హర క్షేత్రం లో కర్ణాటక మంత్రి మల్లికార్జున

తూర్పుగోదావరి జిల్లా (కడియం) జూలై 12..నిజం చెపుతాం న్యూస్.. కడియం మండలంలోని కడియపులంక లో ప్రసిద్ధ క్షేత్రం గా పేరుగాంచిన హరి హర క్షేత్రానికి కర్ణాటక రాష్ట్ర మైనింగ్, జియాలజి, మరియు హార్టికల్చర్ శాఖ మంత్రి ఎస్ ఎస్ మల్లికార్జున సందర్శించారు. హరి హర క్షేత్రం ఆలయ చైర్మన్ మార్గాని సత్యనారాయణ ఆధ్వర్యంలో మంత్రి కి ఘన స్వాగతం పలికారు. మంత్రి కి శాలువా కప్పి పూలమాలల తో సన్మానించారు. మంత్రి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమంలో సెక్రటరీ మల్లు పోలరాజు ఆలయ కమిటీ సభ్యులు ఆరేటి వీరభద్రరావు, పెనుమాక శ్రీనివాసరావు, నక్కా ప్రసాద్, చిక్కాల సత్యనారాయణ, మండేలా



కృష్ణ, అలా పెదబాబు, రత్నం అయ్యప్ప, బొరుసు సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# కోరమాండల్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకుల పంపిణీ...







కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో ( రామరాజు) జులై 12 :- రమణయ్యపేట అడబాల ట్రస్ట్ కార్యాలయంలో కోరమండల్ మహిళా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షురాలు వెంకట దుర్గావతి మాట్లాడుతూ తమ సంక్షేమ సంఘం తరపున ప్రతినెలా ప్రాణాంతక వ్యాధిగ్రస్తులకు నిత్యవసర సరుకులు అందజేస్తున్నామని అన్నారు. ఆర్ట్ ఆఫ్ లివింగ్ ప్రతినిధి జీ కృష్ణమోహన్ మాట్లాడుతూ పరోపకారం పరిమళత్వం ద్వారా మానవజన్మ ధన్యమవుతుంది కాబట్టి ప్రతి ఒక్కరూ సాటి మానవుల పట్ల ప్రేమతో వ్యవహరించాలని అన్నారు. పవిత్ర గుణాలున్న పుణ్యపురుషులకు ఎంతో గౌరవం లభిస్తుందని ఆ దిశగా కోరమండల్ మహిళా క్లబ్ చేస్తున్న సేవలు అభినందనీయమని కృష్ణమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో వెంకట దుర్గావతిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మల్లీశ్వరి, కవిత, మానస, పద్మా మోహన్, దీపిక, మాధవి లత, రత్నం, లక్ష్మీ సృజన, మోహిని, ఎం వి ఎస్ ఎల్ ప్రసూన , శ్రీదేవి రెడ్డి, శ్రీవాణి, వి. జయలక్ష్మి, డాక్టర్ శిరీష, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, ప్రసాద్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# సీయం సహాయ నిధి నుండి - రూ. 14,15,822/- విలువ గల చెక్కులు పంపిణీ చేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

బాపట్ల (నిజం చెపుతాం) బాపట్ల పట్టణం లోని ఎమ్మెల్యే గారి క్యాంపు కార్యాలయంలో బాపట్ల మండలంలో అర్హులైన 25 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి సంక్షేమ నిది సీఎం రిలీఫ్ ఫండ్ నుండి వచ్చిన సి ఎం ఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ వేగేశన నరేంద్ర వర్మ రాజు .ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ పరిశీలకులు బొంతు శివ సాంబి రెడ్డి, బాపట్ల మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు, బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు,తదితరులు పాల్గొన్నారు.



# రైతు సోదరులు జాగ్రత్తగా ఉండాలి

జడ్చర్ల జులై 12 (నిజం చెపుతాం ) బోరు డబ్బా ఓపెన్ చేసే ముందర ఆచి చూసి వ్యవహరించాలని కోరుతున్నాను ఎందుకంటే ఆ డబ్బు లోపల పాము ఉండడం వలన ఓపెన్ చేసినప్పుడు అది మనల్ని కరిసే అవకాశం ఉంటుంది కావున డబ్బాఓపెన్ చేసే ముందు దెబ్బకు తాళం వేసినట్టయితే తాళం తీసిన తర్వాత కట్టేతోనే డబ్బా మూత ఓపెన్ చేయాలి ఆ విధంగా చేస్తే కొద్దిగా ప్రమాదం జరగకుండా చూసుకోవడానికి అవకాశం ఉంటుంది. అలాగే వర్షాకాలం కూడా రైతులు జాగ్రత్తగా ఉండాలని వర్షాకాలంలో చెట్ల కింద ఉండరాదని సెల్ ఫోన్లు నెట్ ఆన్ చేసి చూడరాదని రైతులు జాగ్రత్తగా ఉండాలని కోరుచున్నాను వినయ్ కుమార్



# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు...

**– సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాసు చిత్రపటాలకు పాలాభిషేకం**



వేములవాడ,జులై 12,(నిజం చెపుతాం)స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మకమైన తీసుకుందని కాంగ్రెస్ పార్టీ అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య అన్నారు. 42% రిజర్వేషన్ ఆమోదం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వేములవాడ అర్బన్ మండలం నంది కమాన్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి,మంత్రులు, ప్రభుత్వ విప్ స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం లోని ఏ రాష్ట్రం కూడా కులగణన చేయలేదని, బీసీ లకు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రభుత్వమే కులగనన చేసి, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించిందనీ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రం రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గుర్రం విద్యాసాగర్, కత్తి కనకయ్య, నాయకులు రగుడు పరుశరాములు, పండగ ప్రదీప్, గాలిపెల్లి స్వామి, ఇటిక్యాల లింగయ్య, సిలువేని మల్లేశం, ప్రభాకర్, ఎర్రం సత్తయ్య, రాజిరెడ్డి, చంద్రయ్య, సుదర్శన్, ఊరడి రాంరెడ్డి, వంకాయల భూమయ్య, ఈర్నాల గణేష్, వనపర్తి దేవరాజు, మారుపాక సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు ఉద్యోగంతో పాటు సామాజిక సేవలో ముందుండే బండారి ప్రసాద్ ముదిరాజ్‌కు అంతర్జాతీయ అవార్డులు

ఆలేరు జూలై 12 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన బండారి ప్రసాద్ ముదిరాజ్‌కు తాజాగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది.సేవా కార్యక్రమాల్లో విశిష్టంగా నిలిచినందుకు ఆయనకు ఇంటర్నేషనల్ మనం బుక్ ఆఫ్ రికార్డు మరియు భారత్ యూత్ ఐకాన్ నేషనల్ అవార్డులు ప్రదానం చేశారు.పోలీసు ఉద్యోగం చేస్తూనే,ఉద్యోగ సాధనలో తాను ఎదుర్కొన్న కష్టాలను మరొక నిరుపేద విద్యార్థి ఎదుర్కొనవలసిన అవసరం లేకుండా ఉండాలనే సంకల్పంతో,బండారి ప్రసాద్ 2023లో “సైనిక గ్రూప్” అనే ఉచిత శిక్షణ సంస్థను స్థాపించారు.ఈ గ్రూప్ ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లోని 8000 మందికి పైగా నిరుపేద యువతకు ఉచిత ఆన్లైన్ శిక్షణ,స్టడీ మెటీరియల్స్,ప్రాక్టీస్ పేపర్లు అందించారు.పుస్తకాలు,షూస్ కొనలేని విద్యార్థులకు దాతల సహకారంతో అవి సమకూర్చుతున్నారు.ఇప్పటి వరకు 175 మంది అభ్యర్థులు ఇండియన్ ఆర్మీ,స్టేట్ పోలీస్ శాఖల్లో ఉద్యోగాలు పొందడమే కాకుండా,ప్రతి రెండు నెలలకు 30 మందికి ఉచిత శిక్షణ,భోజన,వసతి వంటి సదుపాయాలు కల్పిస్తూ దేశానికి నిజమైన సైనికులను తయారు చేస్తున్నారు.ఈ సేవలను గుర్తించిన మనం ఫౌండేషన్ ఆఫ్ ఇంటర్నేషనల్ వారు,హైదరాబాద్‌లోని శ్రీ త్యాగరాయ గానసభ వేదికగా జరిగిన కార్యక్రమంలో బండారి ప్రసాద్ ముదిరాజ్ ను ఘనంగా సన్మానించి అవార్డులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో





మనం ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ చక్రవర్తి,హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నేరెళ్ల మాల్యాద్రి,మాజీ కేంద్రమంత్రి వేణుగోపాల చారి,సీఐ పురుషోత్తం,సైనిక గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బురదల నడుచుకుంటూ వెళ్లి....

**- వాగు దాటుతున్న వైద్య సిబ్బంది**

ఇచ్చోడ జులై 12,(నిజం చెపుతాం న్యూస్ టుడే) ఇచ్చోడ మండలంలోని సిరిచల్మా గ్రామం పిహెచ్ సీ పరిధిలో ఉన్న గిరిజన గ్రామం రాజుల గూడ చినుకు పడితే చిత్తడయ్యే రోడ్లను అక్కడికి వెళ్లాలంటే నరకమే ఇలాంటి పరిస్థితుల్లో వారికి వైద్యం అందాలంటే గగనమే. అత్యవసరముకు ఆ దేవుడు పైనే భారం వేయాల్సిన దుస్థితి రాజుగూడల గ్రామానికి వెళ్లే రోడ్డు వారం రోజుల నుంచి కురిసిన వర్షాలకు బురదమయంగా మారింది .శనివారం నర్సాపూర్, రాజులగూడలో నిర్వహించే వైద్య శిబిరానికి హెల్త్ అసిస్టెంట్ రాథోడ్ కృష్ణ, ఏఎన్ఎం రేణుక, ఆశా వర్కర్ అన్నపూర్ణలో వెళ్లారు. కాలినడకన బురదలో



నడుచుకుంటూ మూడు కిలోమీటర్లు వెళ్లి సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించారు.

# ఉప్పల్ మినీ శిల్పరామం “తెమాటిక్ ఎక్సహిబిషన్” ఓపెనింగ్ సరమోనీ సెలెబ్రేషన్స్





మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూలై 12( నిజంచెపుతాం) ఉప్పల్ మినీ శిల్పారామం లో పది రోజుల హస్త కళల “థీమాటిక్ ఎక్సహిబిషన్” ని శృతి పాటిల్ ఐఐఎస్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ , ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ సువర్చలా అసిస్టెంట్ డైరెక్టర్ హ్యాండీక్రాఫ్ట్, మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ జి. కిషన్ రావు ఐఏఎస్, దోశాడ కృష్ణ చారి సిల్వర్ ఫిలిగురి నేషనల్ అవార్డీ మరియు ఏపిపిసి అసిస్టెంట్ డైరెక్టర్ విజయ సాగర్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి ఎక్సహిబిషన్ ని ప్రారంభించారు. ఇందులో ఏర్పాటు చేసిన హస్తకళా ఉత్పత్తుల స్టాల్స్ ని కలియ తిరిగి చూసారు , వారు తయారు చేసే పద్దతిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రోత్సహకాలు ట్రైనింగ్ తీసుకొని వారి జీవనోపాధిని మెరుగుపరుచుకుని తయారు చేసిన ఉత్పత్తులను అమ్మకాలు చేస్తున్నారు. హస్తకళా కారులను ప్రోత్సహించవలసినదిగా ముఖ్య అతిథిగా విచ్చేసిన శృతి పాటిల్ కోరారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం పావని శ్రీలత శిష్య ప్రదర్శించిన కూచిపూడి నృత్య ప్రదర్శనలు తిలకించారు. ఈ ఎక్సిబిషన్ లో వివిధరకములైన హస్త కళలు అనగా కొండపల్లి బొమ్మలు , నరసాపురం లేసు, చేర్యాల పెయింటింగ్స్, సవర పెయింటింగ్స్, లక్క బొమ్మలు, పామ్ లీఫ్ క్రాఫ్ట్, బోబిన్ లేస్ మొదలైనవి సందర్శకులకు అందుబాటులో ఉన్నాయి. జులై 12 వ తారీకు నుండి హైదరాబాద్ లోని ఉప్పల్ మినీ శిల్పారామం నందు హస్తకళల థెమటిక్ ఎక్సిబిషన్ ప్రారంభం అవుతున్నది. ఈ ఎక్సిబిషన్ , అభివృద్ధి కమిషనర్ ( హస్తకళలు), మినిస్ట్రీ అఫ్ టెక్స్టైల్స్ , గోవెర్నమెంట్ అఫ్ ఇండియా వారి ఆర్థిక సహకారంతో, ఆంధ్ర ప్రదేశ్ ప్రొడక్టివిటీ కౌన్సిల్ , హైదరాబాద్ వారిచే నిర్వహించబడుతుంది. ఈ ఎక్సిబిషన్ 10 రోజులు అనగా జులై 21 వ తారీకు వరకు జరుగును. ఈ ఎక్సిబిషన్ లో వివిధరకములైన హస్త కళలు అనగా కొండపల్లి బొమ్మలు , నరసాపురం లేసు, చేర్యాల పెయింటింగ్స్, సవర పెయింటింగ్స్, లక్క బొమ్మలు, పామ్ లీఫ్ క్రాఫ్ట్, బోబిన్ లేస్ మొదలగు హస్త కళల ప్రదర్శన మరియు అమ్మకం 50 మంది ఆర్టిసన్స్ తో చేయబడును. ప్రతిరోజూ సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శన కలదు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన సోక్కుల మోహన్ రెడ్డి.

తుర్కపల్లి, జూలై 12(నిజం చెపుతాం) : తుర్కపల్లి మండల కేంద్రానికి చెందిన పుట్ట ఐలయ్య ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబానికి పల్లె పహాడ్ మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని శనివారం కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పుట్ట కృష్ణ ,పుట్ట మల్లేష్ ,పుట్ట ఆంజనేయులు ,జర్నలిస్టులు పెండెం రవి, ఆరే నరసింహులు, ఇంద్రయ్య పాల్గొన్నారు.



# బహుజన్ సమాజ్ పార్టీ పార్టీ కార్యాలయం ప్రారంభం..





**- బి.ఎస్.ఆర్ పార్టీ సెంట్రల్ - స్టేట్ కోఆర్డినేటర్ దాగిల్ల దయానంద రావు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: 12(నిజం చెపుతాం)బహుజన్ సమాజ్ పార్టీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు బాసాని మహేందర్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా నూతన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సెంట్రల్ – స్టేట్ కోఆర్డినేటర్ దాగిల్ల దయానంద రావు విచ్చేసి ముందుగా భువనగిరి పట్టణంలో గల బిఆర్ అంబేద్కర్ గారి స్టాచుకు పూలమాల వేసి ఘన నివాళులు తెలిపారు. విశిష్ట అతిథులు జిల్లా కో–ఆర్డినేటర్ కొంగరి బాలాజీ,జిల్లా ఇన్చార్జి గంధమల్ల లింగస్వామి హాజరైనారు. సెంట్రల్–స్టేట్ కో–ఆర్డినేటర్ మాట్లాడుతూ...ప్రభుత్వ యంత్రాంగం వెంటనే చర్యలు చేపట్టి భువనగిరి పట్టణంలో గల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి స్టాచు ను రోడ్డు సెంటర్లో ఏర్పాటు చేయాలలి,అదేవిధంగా 90 శాతం ఉన్న బహుజన సమాజం అగ్రకుల పార్టీలలో కీలుబొమ్మలాగా తమ ఓట్లను అగ్రకుల పార్టీలకు వేసి బిచ్చమడుకోవడమేంది అని ప్రతిరోజు బి.ఎస్.పి నాయకులు గ్రామ గ్రామాన పూలే,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆలోచన విధానంతో కాన్సిరాం గారి పని విధానాన్ని తీసుకుపోవాలి. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బహుజన్ సమాజ్ పార్టీ పోటీ చేస్తుందని. ఎన్నికలకు పార్టీ నాయకులు,కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని రాజ్యాంగా రక్షకులు ఎవరైనా ఉన్నారంటే అది ఒక బహుజన సమాజ్ కార్యకర్తలేనని పార్టీ బలోపేతం కోసం దశ దిశ నిర్దేశాన్ని వివరించారు. జిల్లా అధ్యక్షుడు బాసాని మహేందర్ నూతనంగా జిల్లా కార్యదర్శిగా మందుల నాగరాజుని,ఆలేరు అసెంబ్లీ ఇన్చార్జిగా గడ్డం వీరస్వామిని నియమించారు.సెంట్రల్ –స్టేట్ కో–ఆర్డినేటర్ గారి చేతుల మీదగా నియామక పత్రాలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి కోరబోయిన పాండు,జిల్లా కోశాధికారి సల్ల బిక్షపతి,జిల్లా ఈసీ మెంబర్ వడ్డేపల్లి దాసు. భువనగిరి అసెంబ్లీ ఇన్చార్జి గుండు కృష్ణ గౌడ్,భువనగిరి అసెంబ్లీ అధ్యక్షుడు సుక్క శ్రీకాంత్,భువనగిరి అసెంబ్లీ ఉపాధ్యక్షుడు బండారు జహంగీర్,ఆలేరు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజ్,ఆలేరు అసెంబ్లీ కార్యదర్శి బూరుగు ప్రవీణ్,భువనగిరి అసెంబ్లీ కార్యదర్శి కేతావత్ రవి నాయక్,భువనగిరి అసెంబ్లీ బి.వి.ఆఫ్ కన్వీనర్ సిల్వర్ మహేందర్,పోచంపల్లి మండల అధ్యక్షుడు మీసాల సైదులు,భువనగిరి పట్టణ అధ్యక్షుడు బర్రె నాగేష్,అడ్డగూడూరు మండల అధ్యక్షుడు చెడిపల్లి వంశీ,మోత్కూరు మండల అధ్యక్షుడు జిట్ట మహావీర్ తదితరులు పాల్గొన్నారు.

# సదాశివాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ సీతారాములు

పాలేరు, జూలై 12 ( నిజం చెపుతాం న్యూస్ )నేలకొండపల్లి మండలంలోని సదాశివాపురం గ్రామంలో తెలంగాణ రెవిన్యూ, గృహ నిర్మాణం మరియు సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సదాశివాపురం గ్రామంలో మంజూరి చేసిన ఇందిరమ్మ ఇల్లను మంత్రి క్యాంప్ కార్యాలయం ఇంచార్జి శ్రీ దయాకర్ రెడ్డి సూచలనతో ఇందిరమ్మ ఇల్ల నిర్మాణలను పరిశీలించిన నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు. ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడు మన మంత్రి పొంగులేటి శ్రీనన్నా ప్రతి పేదవారి సొంత ఇంటి కలను నిజం చేసారు అని అన్నారు. గ్రామాలను అభివృద్ధి పరచాలని పేదవారిని ఆదుకోవాలని పేదలపాటి పెన్నిధి అభివృద్ధి ప్రదాత పొంగులేటి శ్రీనన్నా కృషి చేస్తున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్షమ్మయ్య, మరియన్న,



దుంపల వెంకటేశ్వర్లు, మేళ్లచెర్వు నాగేశ్వరావు, యాంగ్రా శ్రీను, సైదులు, కందుల వెంకటి, ప్రసాద్, జిల్లాపల్లి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధతకు నిలువెత్తు సాక్ష్యం దొడ్డ నారాయణరావు





**- ఆయన మృతి బాదకరం**
**- మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి.**

చిలుకూరు జూలై 12:( నిజం చెబుతాం )నీతి నిబద్ధతకు నిలువెత్తు సాక్ష్యం కమ్యూనిస్టు యోధుడు దొడ్డ నారాయణరావు అని మాజీ మంత్రి సూర్యాపేట శాసన సభ్యుడు గుంటకండ జగదీశ్ రెడ్డి అన్నారు,సీపీఐ సీనియర్ నాయకుడు, స్వాతంత్ర్య సమర యోధుడు దొడ్డా నారాయణరావు శుక్రవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం చిలుకూరు మండల కేంద్రంలో ఆయన మృతదేహానికి జగదీశ్‌రెడ్డి పూలమాలవేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం మాట్లాడుతూ.. తన తుది శ్వాస వరకు కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని నమ్ముకుని ఆచరించిన ఆదర్శ నేత నారాయణరావు అని కొనియాడారు. ఎంపీపీగా, పీఏసీఎస్ చైర్మన్‌గా అన్ని వర్గాల ప్రజలకు సేవలందించిన మహనీయుడన్నారు. ఆయన జీవితం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.మాజీ ఎంపీ బడుగుల లింగయ్య, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య నివాళిబీఆర్ఎస్ కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ నారాయణరావు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షిస్తూ కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు సుంకర అజయ్ కుమార్, ఏలూరు వెంకటేశ్వరరావు, శివాజీ నాయక్, శీలం సైదులు, జానకి రామాచారి, తాళ్లూరు శ్రీనివాస్, రాంబాబు, అలసగాని జనార్ధన్, నాగరాజు, ఎస్కే నయీమ్ ఎస్ కే పాష. మరియు తదితరులు పాల్గొన్నారు,

# చేయూత పెన్షన్ దారుల జిల్లా సదస్సు ను విజయ వంతం చేయండి..

హుజూర్ నగర్ జులై 12 నిజం చెపుతాం న్యూస్ వికలాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జ్ గడ్డం కాశీం ఈనెల 14న సూర్యాపేట జిల్లా కేంద్రంలోగాలి వీరయ్య, వీరభద్రమ్మ ఫంక్షన్ హాల్ లో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో చేయూత పెన్షన్ దారులు జిల్లా సదస్సును విజయవంతం చేయాలని వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి గడ్డం కాసిం అన్నారు. శనివారం హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో టౌన్ హాల్ లోని ఇంద్రాల పిచ్చయ్య, పునుగుపాటి లక్ష్మణరావు అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వికలాంగుల పెన్షన్ 4016నుండి 6016 పెంచాలని అదేవిధంగా ఆసరా పెన్షన్ దారులైన వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు కల్లుగీత కార్మికులకు 2016 రూపాయల నుండి 4016 రూపాయలకు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లా కేంద్రం లో నిర్వహించే చేయూత పెన్షన్ దారుల జిల్లా సదస్సు కు పద్మ మంద కృష్ణ మాదిగ హాజరు కానున్నారు అని మండల చేయిత పింఛన్ దారులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు చింత సతీష్ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్, సీనియర్ నాయకులు కాలం శ్రీనివాసరావు నాయకులుబంటు పుల్లయ్య గొడవల్లెపు రూప రాణి, ఇసాక్, చేజర్ల వెంకటేశ్వర్లు, చింత్రాల వెంకటేశ్వర్లు బసవోజు నాగ చారి, తారాబాయి, కంకణాల వీరలక్ష్మి, ఉండేటి ప్రశాంతి బంగారు రామకృష్ణ హుస్సేన్ నరసింహ రావు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ బుజిలీ మహంకాళి అమ్మవారి ఘటం ఊరేగింపు...

గండిపేట్, జులై 12 (నిజం చెపుతాం): శ్రీ బుజిలి మహంకాళి అమ్మవారి ఘటం ఊరేగింపు అంగరంగ వైభవంగా కొనసాగింది. శనివారం ఉదయం డిఫెన్స్ కాలనీ, మందుల బస్తి, బాపునగర్ ప్రాంతాల్లో ఇంటింటికీ అమ్మవారి ఘటాన్ని డప్పు వాయిద్యాలతో ఊరేగించారు. ఇందులో భాగంగా బాపునగర్ లోని గడ్డి కరణ పటేల్ గృహంలో అమ్మవారి ఘటానికి పూజలు జరిపి అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ ఊరేగింపులో ఆలయ కమిటీ చైర్మన్ గడ్డి చంద్రశేఖర్, కన్వీనర్ ఆకుల అభిషేక్, ఇంద్రసేనారెడ్డి, పూర్ణచందర్రావు, నాగేందర్ ప్రకాష్ రెడ్డి, దామోదర్ రెడ్డి, ప్రదీప్ గౌడ్, వెంకటేష్, శ్రీకాంత్ యాదవ్, ఆలేటి రాకేష్, గడ్డి చందు, మార్గం విజయ, అజయ తదితరులు ఈ ఊరేగింపులో పాల్గొన్నారు.



# రక్తం ఇస్తామంటూ మోసం చేస్తున్న ముఠాలు

శేరిలింగంపల్లి, జులై 12 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : – ఇటీవల కాలంలో పెరిగిపోతున్న ఘటనలు. డబ్బులు ఇచ్చి అల్లాడిపోతున్న బాధితులు. ఓ వైపు ప్రాణం పోతున్న వారు రక్తం కోసం ఎదురు చూస్తుంటే.. ఇదే అవకాశంగా తీసుకుని వారి దగ్గర నుంచి డబ్బులు దండుకుంటున్నారు కొందరు దుర్మార్గులు. మానవత్వానికి మాయనిమచ్చగా మిగులుతూ.. నిలువెల్లా దోపిడీ చేస్తున్నారు. ఫలానా వ్యక్తి ఆసుపత్రిలో చావు బతుకుల్లో ఉన్నాడు.. ఈ గ్రూప్ రక్తం కావాలని రోగి సంబంధీకులు వాట్సాప్ గ్రూపుల్లో రిక్వెస్ట్ లు పెడుతుండటం మనం చూస్తూనే ఉంటాం. ఇదే అవకాశంగా, కొందరు ముఠా తాము రక్తదానం ఇస్తామంటూ వారికి ఫోన్ చేసి ఆశపెడుతున్నారు. అయితే, తాము ఊరి నుంచి రావడానికి కారు ఛార్జీలు ఇవ్వాలని కోరుతుండటంతో.. రోగి తరపు వారు గూగుల్ పే, ఫోన్ పే ద్వారా డబ్బులు పంపిస్తున్నారు. అనంతరం, ఫోన్ స్విచ్ఛాఫ్ చేసుకుంటున్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ట్రూ హెల్పింగ్ హాండ్స్ జాయింట్ సెక్రెటరీ బైకానీ శ్రీశైలం యాదవ్, రోహిత్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆపదలో ఉన్నవారిని ఇలా మోసం చేసేవారిపై పీడీ చట్టాలు ప్రయోగించి అత్యంత కఠినంగా శిక్షించాలని కోరారు.వా



# వికలాంగుల పరికరాలు స్థానికులకే ఇవ్వాలి

**- రంగారెడ్డి జిల్లా వికలాంగుల సంఘం అధ్యక్షుడు బొడ్డు శంకర్..**

మాడ్గుల, జులై 12(నిజం చెపుతాం):తెలంగాణ ప్రజా ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చే పరికరాలు రంగారెడ్డి జిల్లా స్థానికులైన వికలాంగులకే మంజూరి చేయాలని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి వికలాంగుల జిల్లా సంఘం అధ్యక్షుడు బొడ్డు శంకర్ వినతిపత్రం ఇచ్చారు. ఇతర జిల్లాల వారిని గుర్తించి వారిని తొలగించాలని,స్థానికులైన వికలాంగులకే పరికరాలు ఇచ్చి జిల్లా వికలాంగులకు న్యాయం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంఘం జిల్లా మాడ్గుల మండలఅధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, ప్రధానకార్యదర్శి గణేష్,బిక్కు, సాయి కృష్ణ, ముత్యాలు, యాదయ్య పాల్గొన్నారు



# బీసీలు కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాలి

మాడ్గుల,జులై 12(నిజం చెపుతాం):బిసి ల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని శనివారం ఒక ప్రకటనలో మాడ్గుల మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కాట్ల యాదయ్య గౌడ్ తెలిపారు.జరుగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బిసిలకు 42% శాతం రిజర్వేషన్లు కల్పించాలని మంత్రి వర్గం నిర్ణయం తీసుకోవడం హర్షదయాకమని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం బుడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా,బిసి రిజర్వేషన్ అమలుకు ఆర్డినెన్సు తీసుకు రావాలని మంత్రి వర్గం చారిత్రాత్మక నిర్ణయం తీసుకోవడం సామాజిక విప్లవానికి నాంది అన్నారు.ఈ సందర్భంగా ఆయన హర్ష వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కు,మంత్రి దామోదర రాజనర్సింహకు పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ కు ధన్యవాదాలు తెలిపారు.ఏనాడు బిసిల గురించి ఆలోచన చేయని గత పాలకులు మొసలి కన్నీరు కారుస్తూ వీధుల్లోకి వస్తున్నారని, వారి మాయ మాటలు గమనిస్తూ సామాజిక న్యాయం కోసం పోరాడుతున్న బిసి శ్రేణులు అందరూ కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలువాలని పిలువునిచ్చారు.



# నవభార త్ గెస్ట్ హౌస్ లో రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి వినతి పత్రం అందజేత





**- కాంగ్రెస్ పార్టీ నాయకుడు గురజాల గోపి**
**- రేణుక అక్షర మహిళా మండలి నాయకురాలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధిబీ జులై 12 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ కేంద్రమంత్రి రాజ్యసభ సభ్యులు రేణుకమ్మ పర్యటన అనంతరం పాల్వంచలోని నవభారత్ గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుడు గురజాల గోపి తో మాట్లాడారు పినపాక పర్యటన ముఖ్య విషయాలను చర్చించి. అర్హత కలిగిన ప్రైవేటు నిరుద్యోగల ఉద్యోగ విషయమై వినతి పత్రం అందజేసిన మణుగూరు కాంగ్రెస్ పార్టీ రేణుక చౌదరి క్యాంపు కార్యాలయం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురజాల గోపి ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, గోపి మరియు కుటుంబ సభ్యులు మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్లోపఉన్నస్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

**- స్కాలర్షిప్లు రాక అంధకారంలో విద్యార్థుల భవిష్యత్తు**
**- ఫీజులతో సంబంధం లేకుండా సర్టిఫికెట్లు ఇవ్వాలి**
**- స్కాలర్షిప్ విడుదలకై ఈనెల 14 మండల కేంద్రాల్లో 21న ఛలో కలెక్టరేట్ జయప్రదం చేయండి**
**- ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యులు మేడబోయిన మమత**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూలై 12(నిజం చెపుతాం)పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని స్కాలర్షిప్ లతో సంబంధం లేకుండా సర్టిఫికెట్లు అందరికీ ఇవ్వాలని ఈనెల 14 మండల కేంద్రాల్లో 21న కలెక్టర్ రేట్ ముందు జరుగు ధర్నాను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత అన్నారు. శనివారం రోజున భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కమిటీ సమావేశం జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత హాజరై మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలో గత ఆరేళ్ల నుండి పెండింగ్ ఉన్న 8 వేల కోట్లు,స్కాలర్ షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్హావిడుదల చేయాలని నిరసన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పెండింగ్లో ఉన్న 8000పకోట్ల పైగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని,స్కాలర్షిప్ రాక రాష్ట్రంలో విద్యార్థులు,ప్రైవేటు యాజమాన్యాలు,విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఏదుర్కోంటున్నారు. వడ్డీలు తెచ్చి మేం విద్యాసంస్థలను నడపలేము అని పరీక్షలు బాయ్ కాట్ చేశారు. ఇంకోపక్క విద్యార్థులు నుండి పెండింగ్ ఫీజులను బలవంతపు వసూళ్లు చేస్తున్నారు. అయినా ప్రభుత్వం స్పందించడం లేదు. కాంగ్రెస్ గత పాలకుల నిర్లక్ష్యంను విమర్శించి వారు అధికారంలోకి వస్తే ఫీజు రీయంబర్స్ మెంట్స్హపథకం కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుని వచ్చిందని ఈ పథకాన్ని మరింత పటిష్టమైన పథకంగా రూపోందించి బకాయిలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బకాయిలు విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేసింది.ప్రస్తుతం రాష్ట్రంలో 13లక్షల మంది విద్యార్థులు బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులుపై చదువులకు వెళ్ళాలంటే సర్టిఫికేట్స్ కోసం కాలేజీలు చుట్టూ తిరుగుతూ...తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కోన్ని కళాశాలలు కూడా ముక్కు పిండి మరి వసూళ్లు చేస్తున్నారు. ప్రభుత్వం తక్షణమే పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుంటే ఆదుకోవాలని,లేనియెడల ఎక్కడికి అక్కడ ఎమ్మెల్యేలను అడ్డుకుంటామని హెచ్చరించడం జరుగుతుంది ఇంకా ఈ కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి లావుడియ రాజు,జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల రాహుల్,జిల్లా సహాయ కార్యదర్శి తిగుళ్ల శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు పుట్టల ఉదయ్,ఈర్ల కార్తీక్,భవాని శంకర్,ధరావత్ జగన్,బుగ్గ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక కంటక విధానాలు ఇక చాలు

జులై 9న చారిత్రాత్మక సమ్మెలో కోట్ల మంది శ్రామిక ప్రజలు వీధులను ముంచెత్తారు. వాస్తవానికి ఈ సమ్మె కోసం ఇంతకు ముందే సన్నాహాలు చేసుకున్నారు. అయితే పహల్గాంలో అమాయకులైన టూరిస్టు పౌరులను టెర్రరిస్టులు బలిగొన్న దారుణ హత్యాకాండ కారణంగా సమ్మె ఒక నెల రోజుల పాటు వాయిదా పడింది. అయినా కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రజల ప్రతిఘటన స్ఫూర్తి ఏమాత్రం సడలలేదు. ప్రభుత్వం మూడు కీలకమైన లేబర్ కోడ్లను బలవంతంగా రుద్దడం కొనసాగించడంతో ఈ ప్రతిఘటన మరింత ఊపందుకుంది. పారిశ్రామిక సంబంధాలు (ఐ.ఆర్) కోడ్, వృత్తిపరమైన భద్రత, ఆరోగ్య పని పరిస్థితులు కోడ్, సామాజిక భద్రత కోడ్ మూడింటిని ప్రభుత్వం బలవంతంగా కొనసాగించింది. 2019 వేతనాల కోడ్తో కలిపి మొత్తం నాలుగు కొత్త కోడ్లు ప్రస్తుతం ఉన్న 44 లేబర్ చట్టాలను ఆక్రమిస్తున్నాయి. కార్మికుల జీవితాలకు సంబంధించిన వేతనాలు, పారిశ్రామిక సంబంధాలు, సామాజిక భద్రత, పని ప్రదేశంలో భద్రత–సంక్షేమం వంటి వాటిని ఇవి ప్రభావితం చేస్తాయి. సారాంశం చెప్పాలంటే భిన్న తరగతులకు చెందిన శ్రామిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను పథకం ప్రకారం తూట్లు పొడిచేవిగా ఉన్నాయి. నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వ ఆధ్వర్యంలో కార్పొరేట్ మత రాజకీయ ఎజెండాను ముందుకు తీసుకుపోయేవిగా ఈ కోడ్లు ఉన్నాయి.విస్తృత ఐక్యత జులై 9 సమ్మెకు సన్నాహాలు ఈ దాడిని సూటిగా అడ్డుకోవాలనే దిశలో సాగాయి. ఈ సమ్మెను అన్ని ప్రధాన కేంద్ర ట్రేడ్ యూనియన్లు, పారిశ్రామిక కార్మిక సమాఖ్యలు మాత్రమేకాక సమస్త తరగతులకు చెందిన శ్రమజీవులు బలపరచటం కీలకమైన అంశం. నిర్మాణ రంగంలోని అసంఘటిత కార్మికుల నుంచి ఆర్థిక రంగంలో ఉద్యోగుల వరకు, వలస కార్మికుల వరకు ఒక్క తాటిపై నిలిచి ముక్తకంఠంతో నినదించారు.విస్తారమైన రైతాంగ వేదికగా ఉన్న సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్.కె.యం) మద్దతు, భాగస్వామ్యం కూడా అంతే కీలకమైనవి. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలనే కోరికతో పాటు లోతుగా వేళ్లానుకుంటున్న వ్యవసాయ సంక్షోభాన్ని ఎత్తిచూపే కనీస మద్దతు ధరకు హామీ ఉండాలనే దీర్ఘకాలిక అపరిష్కృత కోర్కెను రైతు సంఘాలు ముందుకు తెచ్చాయి. వ్యవసాయ, కార్మిక సంఘాలు కూడా గ్రామీణ ఉపాధికి సంబంధించిన ఎడతెగని ఆందోళనను, ఎం.జి. ఎన్.ఆర్.ఇ.జి.ఎ పథకం అంతకంతకు హరించుకు పోవడాన్ని ఎత్తి చాటాయి.కార్మికులు ఈ విధంగా ఒక తాటిపైకి రావటంతో బహుశా మొదటిసారిగా ఒక విస్తారమైన ఐక్యత ఆవిర్భవించింది. ప్రస్తుతం దేశంలోనే విస్తార సంఖ్యలో ఉన్న ప్రజానీకం జీవనోపాధికి సంబంధించి అంతకంతకు పెరిగిపోతున్న సంక్షోభం తీవ్రతను వెల్లడించింది. ఒక విధంగా చెప్పాలంటే ఇది కేవలం జీవనోపాధి సమస్యగా ఎంత మాత్రం లేదు. మనుగడ కోసం పోరాటంగా మారింది. ప్రస్తుత ప్రతిపాదిత లేబర్ కోడ్ల వల్ల ముంచుకొస్తున్న సర్వవ్యాప్త ప్రమాదం తీవ్రత కారణంగానే జులై 9 సమ్మె అంత ఉధృతంగా నడిచింది. ప్రస్తుతం ఉన్న అన్ని నియంత్రణ చట్టాలను దాదాపు మటుమాయం చేసి కార్పొరేట్లకు అడ్డు లేకుండా చేయటమే ఈ లేబర్ కోడ్ల ఉద్దేశం. కార్మికులకు ఇంకా ఏమైనా కనీస చట్టబద్ధమైన రక్షణ అంటూ ఉంటే దాన్ని కూడా లేకుండా చేయడమే జరుగుతుంది. ఈ కోడ్లను ప్రభుత్వం కార్మిక అనుకూల చర్యలుగా చిత్రించాలని చూడటం ఎంతైనా విడ్డూరం.పైకి ఎంతగా గంభీరం వలకపోసినా తన బూటకత్వం ప్రజల ముందు బట్టబయలవుతుందనేది ప్రభుత్వానికి తెలుసు. పని పరిస్థితులు దారుణంగా దిగజారిపోవడం కళ్ళ ముందు కనిపిస్తూనే ఉంది. అలా లేదని ఖండించడం ఇంకెంత మాత్రం సాధ్యం కాని విషయమైంది. శ్రామిక ప్రజల పరిస్థితి క్షీణించడానికి రెండు కీలక అంశాలు కారణమైనాయి. ఒకటి పెరిగిపోతున్న నిరుద్యోగం, మరొకటి భయానకమైన స్థాయిలో అసమానతల పెరుగుదల.దిగజారిన పరిస్థితులుజనవరి 31న పార్లమెంట్లో ప్రవేశపెట్టిన 2024 ఆర్థిక సర్వేలో కూడా అదనంగా జోడించబడిన స్థూల విలువ (జి.వి.ఎ) లో శ్రామిక వాటా పెరుగుదల నామమాత్రంగానే ఉందని పేర్కొంది. మరీ ముఖ్యంగా బడా కంపెనీల్లో ఇది ఇంకా తక్కువగా ఉండటం గమనిస్తే ఆర్థిక అసమానతల తీవ్రత అర్థమవుతుంది. కార్మికులు, ఇతర పీడిత ప్రజల హక్కులపై ప్రభుత్వం ఇంత తీవ్రంగా దాడి చేస్తూనే మరోవైపున అదే సమయంలో ఇదివరకు ఎన్నడూ లేని స్థాయిలో కార్పొరేట్లకు 1.45 లక్షల కోట్ల నజరానా కట్టబెడుతున్నది. విద్యా వైద్యం కలిపి కేటాయించిన బడ్జెట్ మొత్తం కంటే ఇది చాలా ఎక్కువ. జాతీయ కుటుంబ సర్వే (ఎన్.ఎఫ్.హెచ్.ఎస్) ఆరోగ్య నివేదికలో ఇది కొట్టవచ్చినట్టు కనిపిస్తుంది. బ్రిటిష్ వారి పాలనలో కన్నా ఈనాటి భారత దేశంలోనే అసమానతలు ఎక్కువగా ఉన్నాయనే స్థాయిలో కూడా కొంతమంది ఆర్థికవేత్తలు చెబుతున్నారు. ఇందుకు పూర్తి భిన్నంగా చూస్తే కార్పొరేట్ కులీనుల సంపదలు ఆశ్చర్యకరంగా పెరుగుతున్నాయి. 2014లో 100 కోట్ల పైబడిన సంపద కలిగిన శతకోటీశ్వరులు వందమంది ఉంటే ఇప్పుడు అది రెట్టింపుగా 200కు పెరిగింది. దేశంలో వంద మంది శతకోటీశ్వరుల ఉమ్మడి సంపద లక్ష కోట్ల అమెరికన్ డాలర్లు దాటింది. ఈ విధంగా జుగుప్సాకరమైన స్థాయిలో సంపద గుట్టలు పడటం, మరోవైపున విస్తారమైన శ్రామిక జన బాహుళ్యం ఆదాయాలు క్షీణించిపోవడం కనిపిస్తుంది. శ్రామికుల ప్రతి శ్వాసలో, ప్రతి చెమట బొట్టులో కనిపించే అంతులేని అన్యాయం జులై 9 ప్రజా కార్యాచరణలో ప్రతిబింబించింది.బాగా ప్రచారం అవుతున్న లేబర్ మార్కెట్ సులభతరం అనే వాదాన్ని వ్యవస్థీకృతం చేసేవిగా ఈ లేబర్ కోడ్లు ఉన్నాయి. ఈ దక్పథం మొదటిసారిగా 2009లో బిజెపి ఎన్నికల ప్రణాళికలో ప్రత్యక్షమైంది. ఒక్క ముక్కలో చెప్పాలంటే ఇది ఇష్టానుసారం పనిలో చేర్చుకొని తొలగించే పద్ధతికి ముద్దుపేరు మాత్రమే. తద్వారా ప్రస్తుతం కార్మికులకున్న కొద్దిపాటి కనీస రక్షణలను కూడా లేకుండా చేయటానికి ఉద్దేశించబడింది. కార్మికులను కాంట్రాక్ట్ పద్ధతిలో తీసుకోవటం అంతకంతకు పెరుగుతున్న నేపథ్యంలో కేవలం నాలుగు శాతం మంది కార్మికులు మాత్రమే ఈ ఔట్సోర్సింగ్ వలయం బయట, చెమట కొల్లగొట్టే దోపిడీ వాతావరణం బయట ఉన్నారు. లేబర్ కోడ్లపై ఇప్పుడు పెడుతున్న ప్రత్యేక కేంద్రీకరణ ఈ కొద్దిమంది శ్రామికులకు కూడా కార్మిక సంఘాల హక్కులను లేకుండా చేయడానికి

# డిగ్రీ విద్యలో సంస్కరణలు.. . సమస్యలు

కరోనా అనంతరం పాఠశాల విద్య, ఇంటర్మీడియట్ విద్య సవ్యంగా నడుస్తున్నప్పటికి డిగ్రీ విద్యా వ్యవస్థ ఇంకా గాడిలో పడలేదు. నూతన విద్యా విధానం పేరుతో డిగ్రీలో తీసుకొస్తున్న అనేక సంస్కరణలే దీనికి ప్రధాన కారణం. ఈ సంస్కరణల మూలంగా ఉన్నత విద్య చదువుకోవాలనుకునే విద్యార్థులు గందరగోళానికి గురవుతూ డిగ్రీ విద్యకు దూరమవుతున్నారు.అడ్మిషన్లలో అలసత్వంఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్షలు పూర్తిచేసుకొని మూడు మాసాలు గడిచిపోయింది. నేటికీ డిగ్రీ అడ్మిషన్లు పూర్తికాలేదు. సింగిల్ మేజర్ అండ్ డ్యూయల్ మేజర్ విధానాల్లో దేన్ని అమలు చేయాలో ప్రభుత్వానికి స్పష్టత లేదు. ఈ కారణంగా అడ్మిషన్లలో ఆలస్యం జరిగింది. వస్తున్న వార్తలను, జరుగుతున్న పరిణామాలను పరిశీలిస్తే దీనికి మరో కారణం లేకపోలేదు. చాలామంది విద్యార్థులు డిగ్రీలో జాయిన్ అయిన తర్వాత ఇంజనీరింగ్ కళాశాలలో సీటు వచ్చినప్పుడు డిగ్రీని అర్ధాంతరంగా నిలిపివేసి ఇంజనీరింగ్లో చేరుతున్నారు. దీని మూలంగా కళాశాల యాజమాన్యాలు డిగ్రీలో కొన్ని సీట్లను కోల్పోతున్నాయి. అందుకే ఇంజనీరింగ్ మొదటి విడత పూర్తయిన తర్వాత డిగ్రీ సీట్లు భర్తీ చేయాలని ఉన్నత విద్యా మండలి నిర్ణయించింది. డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించక ముందే ఇంజనీరింగ్ అడ్మిషన్లకు గ్రీన్ సిగల్ ఇవ్వడమే దీనికి నిదర్శనం. డిగ్రీ కోర్సుల్లో ప్రతి సంవత్సరం రెండు లక్షల మంది వరకు చేరుతున్నారు. గత సంవత్సరం 1.30 లక్షల మంది జాయిన్ అయ్యారు. ఉన్నత విద్యా మండలి చెబుతున్నట్లు డిగ్రీ నుంచి ఇంజనీరింగ్ ప్రవేశం ..